జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 347 విశాఖపట్నం | బుధవారం 31 ఆగష్టు 2022 | 8 పేజీలు | వెల : 5.00



# గందరగోళంలో పోలవరం..!

ఏలూరు, ఆగస్టు 30,:పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గందర గోళంలో పడింది. ప్రాజెక్టును ఎప్పటికి పూర్తిచేస్తామో చెప్పలేమని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు పదే పదే చెబుతున్నారు. ప్రతిపక్షనాయకుడి హోదాలో జగన్ ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం సీఎంగా ఆయన మాటలకు పొంతన లేకుండా పోయింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అప్పట్లో జగన్ చెప్పిన మాటలకు ఇప్పుడు చేస్తున్నదానికి ఏమాత్రం పొంతన లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఘాటు విమర్శలు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం ఇంత ఆలస్యమా అని నిందించారు. అంచనాలు పెంచేశారని ఆగ్రహించారు. నిర్వాసితుల ముఖాల్లో ఆనందం చూసేందుకు వారి డిమాండ్లు నెరవేర్చలేరా అని టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రంతో పోరాడలేరా? అని నిలదీశారు. అలాంటి జగన్ తన మాట ఇప్పుడు మార్చేశారు. కాడి కింద పడేశారు. మడమ తిప్పేశారు, మాట తప్పేశారు. ఇదంతా నేను ఒక్కణ్ణి చేసేది కాదు కదా కేంద్రాన్ని అడుగుతా.. ఒత్తిడి చేస్తా.. వాళ్లు నిధులిస్తే మీకు అందిస్తా.. లేకపోతే నేనేం చేయగలను అని బేలగా ప్రకటించి చేతులెత్తేశారు. అధికారంలోకి రాగానే పోలవరం అవినీతిని తేల్చేస్తానంటూ ఓ కమిటీని జగన్ నియమించారు. ఆ కమిటీ రేపో మాపో అవినీతి వరద లోతుల్ని తేల్చేస్తుందని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కమిటీ నివేదిక ఇచ్చినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జగన్ అధికారంలోకి రాగానే పోలవరం పనులను ఆపేశారు. 2019 నవంబరులో రివర్స్ టెండరింగ్ పేరుతో గుత్తేదారును మార్చి, మేఘా ఇంజినీరింగ్ కంపెనీకి పనులు అప్పగించారు. ఆ తర్వాతైనా పోలవరం పనులు వేగం పుంజుకున్నాయా? అంటే అదీ లేదు. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల నిర్మాణాలను సకాలంలో పూర్తిచేయలేదు. దీంతో 2019, 2020లలో దయాఫ్రం వాల్ దెబ్బతింది. ప్రధాన డ్యాం నిర్మించాల్సిన చోట భారీగా ఇసుక కోత ఏర్పడి ప్రాజెక్టు భవితవ్యానికి పెను సవాల్ విసిరింది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసంపైనా జగన్ ఆడిన మాట తప్పారు. పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన వారికి రూ.5 లక్షలు ఇస్తామని నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రకటించారు. ఇప్పటికీ ఆ ప్రకటనకు అతీగతీ లేదు. పునరావాస ప్యాకేజీ రూ. 10 లక్షలకు పెంచుతామని ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం గరిష్ఠంగా ఎస్టీలకు రూ.6.86 లక్షలు ఇస్తున్నారు. గిరిజనేతరులకు రూ.6.36 లక్షలే ఇస్తున్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంపై రకరకాల గడువులు చెప్పారు. 2021 డిసెంబర్ నాటికి పూర్తిచేస్తామని తొలుత ప్రకటించారు. ఆనక 2022 ఖరీఫ్ నాటికి పోలవరం పూర్తిచేసి నీళ్లిస్తామని చెప్పారు. ఇప్పుడు ఆ మాటలన్నీ నీటిమూటలయ్యాయి. పోలవరం ప్రాజెక్టుపై జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు చేతులెత్తేశారు.


## శాసనమండలి ఎన్నికలు

### బీజేపీ ఇన్‌చార్జీల నియామకం



అమరావతి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు శాసనమండలి ఎన్నికల కమిటీని నియమించారు. కమిటీ ఇన్‌చార్జ్‌గా ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి పేరును ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు పైడి వేణుగోపాల్‌ను, ఉమ్మడి ప్రకాశం,నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు కందుకూరి సత్యనారాయణను, ఉమ్మడి కడప,కర్నూలు, అనంతపురం జిల్లాలకు నర్సింగరావు రావు(బ్రహ్మం)ను ఇన్‌చార్జీలుగా నియమించారు.

## బి.సి బిల్లుపై పోరాటం ఉధృతం చేస్తాం: ఆర్ కృష్ణయ్య



అమరావతి: బీసీ బిల్లు పై పోరాటం ఉదృతం చేస్తామని ఎంపీ ఆర్ కృష్ణయ్య తెలిపారు. ప్రజల మద్దతు కోసం దశల వారీగా భారీ బహిరంగ సభల నిర్వహణకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగా రానున్న రోజుల్లో ఏపీ, తెలంగాణలో ఈ సభల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణలో వరంగల్, మహబూబాబాద్, నల్లగొండలో ఈ సభలు నిర్వహించి కరీంనగర్ లేదా నిజామాబాద్‌లో లక్ష మందితో సభకు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో 5 లక్షల మందితో సభ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. బీసీ బిల్లుకు తెలంగాణ ప్రభుత్వం కూడా మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం లోక్ సభలో బిల్లు ప్రవేశపెడితే... బిల్లుకు రాజకీయ పార్టీలు కూడా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టడంలో కేంద్రం చేస్తున్నజాప్యాన్ని నిరసిస్తూ .. రానున్న రోజుల్లో పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. బీసీ బిల్లు కోసం ఉత్తరప్రదేశ్ బీహార్, హర్యానా, రాజస్థాన్ మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయనున్నారు.

## ప్రధాని రెండు రాష్ట్రాల టూర్..

### ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితమివ్వనున్న మోదీ..



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్ 1-2 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటక, కేరళలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 1వ తేదీ సాయంత్రం 6 గంటలకు కొచ్చిన్ విమానాశ్రయానికి సమీపంలోని కాలడి గ్రామంలోని ఆదిశంకరాచార్యుల పవిత్ర జన్మస్థలమైన శ్రీ ఆదిశంకర్ జన్మభూమి ప్రాంతాన్ని ప్రధాని సందర్శిస్తారు. సెప్టెంబరు 2న ఉదయం 9:30 గంటలకు కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో మొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ ని ప్రధాని జాతికి అంకితం ఇవ్వనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:30 గంటలకు మంగళూరులో దాదాపు 3800 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవంతోపాటు పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.


కొచ్చిలో ప్రధానమంత్రి కార్యక్రమం ఇలా..

రక్షణ రంగంలో స్వావలంబన దిశగా భారత్ అడుగు పడుతున్నాయి. INS విక్రాంత్ రూపంలో దేశీయంగా రూపొందించిన.. మొట్టమొదటి విమాన వాహక నౌకను ప్రధాని మోదీ నౌకాదళానికి అందజేయనున్నారు. దీనిని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించగా, ఇండియన్ నేవీ ఇన్-హౌస్ వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. భారతదేశ సముద్ర చరిత్రలో ఇలాంటి విమాన వాహక నౌక ఇంతకు ముందెన్నడూ నిర్మించబడలేదు.

1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన భారతదేశం ప్రసిద్ధ పూర్వ విమాన వాహక నౌక పేరు మీదుగా దీనికి పేరు పెట్టారు. ఇది పెద్ద సంఖ్యలో స్వదేశీ పరికరాలు, యంత్రాలను తయారు చేసింది. దీనికి దేశంలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు అలాగే 100 కంటే ఎక్కువ MSMEలు (మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్,మీడియం ఎంటర్‌ప్రైజెస్) సహకారం అందించాయి. విక్రాంత్‌ను ప్రారంభించడంతో భారత్ రెండు కార్యాచరణ విమాన వాహక నౌకలు ఉన్నాయి. ఇది దేశం సముద్ర జలాల్లో భద్రతను బలోపేతం చేస్తుంది.

## మంచి పనులకు విఘ్నాలు తొలగిపోవాలి..

### ఏపీ ప్రజలకు సీఎం జగన్ వినాయకచవితి శుభాకాంక్షలు



తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి.. ప్రజలందరికీ శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. అలాగే గణనాథుని కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం.. సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని సీఎం జగన్ పేర్కొన్నారు.



పాఠకులకు ప్రకటనకర్తలకు శ్రేయోబిలాషులకు
వినాయకచవితి శుభాకాంక్షలు
వినాయకచవితి సందర్భంగా
నేడు మా కార్యాలయం సెలవు.
కావున 1-9-2022 గురువారం సంచిక వెలువడదు.
పున: దర్శనం 2-9-2022
....ఎడిటర్

## వచ్చే నెల 11 కు 'ఛలో విజయవాడ' వాయిదా



అమరావతి : సీపీఎస్ విధానాన్ని ఎత్తివేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం వాయిదా పడింది. వచ్చే నెల 1 వ తేదీకి బదులుగా 11 న నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్ఈఏ) తెలిపింది. ప్రభుత్వం అణచివేతకు గురిచేస్తూ ఇబ్బందులు పెట్టడాన్ని ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ముఖ్యమంత్రి నివాసం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అటు తిరుపతిలో పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సీపీఎస్ విధానాన్ని మార్చకుండా తాత్సారం చేయడాన్ని నిరసిస్తూ వచ్చే నెల 1 న సీఎం నివాసాన్ని ముట్టడించాలని కూడా ఏపీ సీపీఎస్ఈఏ నిర్ణయించింది. దాంతో విజయవాడలో కఠిన నిబంధనలను పోలీసులు అమలుపరుస్తున్నారు. ఉద్యోగులు ఎవరు ఆందోళన చేస్తూ కనిపించినా కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ ఇప్పటికే హెచ్చరించారు. పలువురు ఉద్యోగులను, ఉద్యోగ సంఘాల నేతలను అదుపులోకి తీసుకుని 143,342,427,452, 120, 511 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ఉద్యోగులు కనిపిస్తే అరెస్టులు చేస్తున్నారని ఏపీసీపీఎస్ఈఏ విచారం వ్యక్తం చేసింది.

## బిల్లును వ్యతిరేకిస్తే హింసను ప్రేరేపించినట్టా..? : సోనియా గాంధీ



న్యూఢిల్లీ : సీఏఏ, ఎన్ఆర్‌సీ నిరసనల సందర్భంగా విద్వేష ప్రసంగాలు చేశారంటూ తమపై దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఆ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ అఫిడవిట్ దాఖలు చేశారు. సోనియా, రాహుల్ గాంధీ మత ఘర్షణలను ప్రేరేపించేలా ప్రసంగించడం 2020లో ఢిల్లీలో అల్లర్లకు దారితీసిందని ఈ పిటిషన్ ఆరోపించింది. ఢిల్లీ అల్లర్ల వెనుక జరిగిన కుట్రను పక్కదారి పట్టిస్తూ ఈ పిటిషన్‌ను పథకం ప్రకారం ముందుకు తెచ్చారని సోనియా, రాహుల్ గాంధీలు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పాలక పక్ష సభ్యులు చేసిన వ్యాఖ్యలను విడిచి ప్రతివాదులపై చర్యలు తీసుకునేలా ప్రస్తుత పిటిషన్‌ను వారికి అనుకూలంగా రూపొందించారని అఫిడవిట్‌లో సోనియా, రాహుల్ ప్రస్తావించారు. సీఏఏ పట్ల వ్యతిరేకత కనబరచడం హింసను ప్రేరేపించడం కాదని అఫిడవిట్ పేర్కొంది. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన బిల్లు, లేదా చట్టంపై వ్యక్తులను అభిప్రాయ వ్యక్తీకరణకు నిరాకరించడం దానిపై చర్చకు నిరాకరించడం పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుందని అఫిడవిట్ స్పష్టం చేసింది.

మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
ఆంధ్ర ప్రదేశ్ కంటెంట్ ఓనర్స్

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | ALLADI PUNNA RAO | 9440524478 | VIZAG-NORTH ASSEMBLY CONSTITUENCY |
| 2 | GURAJALA SRINIVAS | 9441503772 | BAPATLA ASSEMBLY CONSTITUENCY |
| 3 | GUDURU SEETHAMAHALAXMI | 9701488194 | VEMURU ASSEMBLY CONSTITUENCY |
| 4 | G.MANORANJAN | 9866377475 | VSP-SOUTH ASSEMBLY CONSTITUENCY |
| 5 | DR. PEDDAPALLI APPARAO | 9246616864 | CHODAVARAM ASSEMBLY CONSTITUENCY |
| 6 | DR. PM RAJU | 9948298328 | VIZAG- EAST ASSEMBLY CONSTITUENCY |
| 7 | N.SANDHYA | 7798832998 | BHIMLI ASSEMBLY CONSTITUENCY |
| 8 | VISWANATH.V | 7396969069 | NANDIGAMA ASSEMBLY CONSTITUENCY |
| 9 | P.VENKATA LAKSHMI | 7989397525 | CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY |
| 10 | SN.DR.M.VENKATESHWARA RAO | 9885111978 | VIZAG ASSEMBLY CONSTITUENCY |
| 11 | A. RAMADEVI | 9494153247 | PONNUR ASSEMBLY CONSTITUENCY |
| 12 | A.SREEDHAR | 9491664469 | TENALI ASSEMBLY CONSTITUENCY |
| 13 | I.SUBHAS CHANDRA BOSE | 8897415430 | ANAPARTHI ASSEMBLY CONSTITUENCY |
| 14 | PEDDAPALLI PARVATHI | 9246616864 | MADUGULA ASSEMBLY CONSTITUENCY |
| 15 | SMT. M SWARUPA RANI | 9948298328 | PENDURTHI ASSEMBLY CONSTITUENCY |
| 16 | K.VARAPRASADA RAO | 9440320562 | REPALLE ASSEMBLY CONSTITUENCY |
| 17 | Y.BHUPATHI RAO | 7893413727 | CHIRALA ASSEMBLY CONSTITUENCY |
| 18 | UNDAVALLI SRINIVASA RAO | 89853 63226 | ANNAKAPALLI ASSEMBLY CONSTITUENCY |
| 19 | P.PARAMASIVAN | 9440077239 | TIRUPATI ASSEMBLY CONSTITUENCY |
| 20 | M.RAJENDRA PRASAD | 99488 87983 | VIZAG - WEST ASSEMBLY CONSTITUENCY |

# జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జోగి రమేష్



మచిలీపట్నం / పెడన : 30 ఆగస్టు ప్రజాపాలన :జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా వివిధ సంక్షేమ ఫలాలు ప్రజలకు నేరుగా అందించడమే తమ ముఖ్య విధి అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం పెడన పురపాలక పరిధిలో 17 వార్డులోని గూడూరు రోడ్డు రైల్ గేట్ తదితర ప్రాంతాలు, 6 వ సచివాలయం పరిధిలో 7 క్లస్టర్లలో సుమారు 350 గృహాలను మంత్రి జోగి రమేష్ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న మంత్రికి ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లభించాయో లేదో తెలుసుకొంటూ, ఇప్పటివరకు అందిన పథకాల తాలూకా నగదు వివరాలు వారికి తెలియచేస్తూ లబ్ధిదారులతో ఓపిగ్గా మాట్లాడి , వారి నుంచి సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శ రాష్ట్ర మని కొనియాడారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని, చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న సమున్నత లక్ష్యంతో జగనన్న విద్యాదీవెనను ప్రభుత్వం ప్రవేశపెట్టి పేదవారికి చదువుకునే అవకాశం కల్పించారన్నారు. భోజనం, వసతి ఖర్చులకూ విద్యార్థులు ఇబ్బంది పడకుండా జగనన్న వసతి దీవెన పథకాన్ని అందిస్తోందని ఏటా రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించేవారికి రూ.20 వేల చొప్పున ప్రభుత్వం ఇస్తోందని వివరించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలన్నారు. తొలుత మంత్రి జోగి రమేష్ 17 వ వార్డులోని నందం వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఈ కార్యక్రమం ప్రారంభించారు. పోలన వెంకటేశ్వరమ్మ, రెండుచింతల భవాని శంకర్, నందం సీతామహాలక్ష్మి, గుండు వెంకటరమణ, జక్కా వరలక్ష్మి, సైదాలి బేగం, గుడివెంట్ల కృష్ణకుమారి, అమీరున్నీసా, ఎం. డి. షుక్రా బేగం, నారగాని శ్రీనివాస్,యర్రా జయ, షాహెర బేగం, ఎం.డి. ఫాతిమా, కారుపర్తి నాగేశ్వరమ్మ, పుచ్చల పైడమ్మ, బూడిద నాగేశ్వరమ్మ, రెడ్డి లింగమాంబ, సి హెచ్ పట్టాభి, ఏలూరి శ్రీనివాసరావు, పోలన సంధ్యారాణి, కూర్మ జ్ఞానేశ్వరి,వానపల్లి నాగలక్ష్మి ,బొత్త నాగమణి తదితరుల ఇంటికి వెళ్లి మంత్రి జోగి రమేష్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు తెలిపి ఇప్పటివరకు ఒకొక్క లబ్ధిదారునికి ఎంత మేరకు ఆర్థిక సహాయం జరిగిందో వివరించారు. ' స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే నాతో నేరుగా చెప్పండని పలువురిని అడిగారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారులకు ఆదేశించి వాటిని అప్పటికప్పుడే పరిష్కరించారు. అశృఫా ఉన్నీసా అనారోగ్యం తో ఇబ్బంది పడుతుందనే విషయాన్నీ గ్రహించిన మంత్రి జోగి రమేష్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలను ఆ కుటుంబానికి అందించారు. అలాగే, హారికా అనే విద్యార్థిని ఉన్నత చదువుల కోసం మంత్రి జోగి రమేష్ ఆమెకు 10 వేలరూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో పెడన మునిసిపల్ ఛైర్మెన్ బళ్ళా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి, వైస్ ఛైర్మెన్ ఎం.డి. ఖాజా, 17 వ వార్డు కౌన్సిలర్ మట్ల గోపి , 3 వ వార్డు కౌన్సిలర్ బళ్ళా గంగయ్య, పెడన మునిసిపల్ కమీషనర్ ఎం. అంజయ్య, పెడన మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, కటకం నాగకుమారి , వైస్సార్ సీపీ పెడన పట్టణ అధ్యక్షులు బండారు మల్లిఖార్జునరావు, ఆహార సలహా కమిటీ ఛైర్మెన్ హనీఫ్ ఖాన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాన భైరవ లింగం, మతిన్ , ఎం. డి. హాఫీజ్, శిరివెళ్ల వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు , వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరో యాత్రకు కమలం సమాయాత్తం

తిరుపతి, ఆగస్టు 30,:యాత్రలు పలు రకాలు. భక్తులు దూరప్రాంతాల్లోని పెద్దపెద్ద దేవాలయ దర్శనానికి చేసే యాత్రలు, హిమాలయాలకు వెళ్లే జనం యాత్ర, అయ్యప్ప దీక్షలుపట్టి వెళ్లవారి యాత్ర. ఇప్పుడు రాజకీయపరమైన కాషాయరంగుతో కొత్తగా వినపడుతున్నది బీజేపీ యాత్ర. ఈ యాత్ర రాజకీయపరమై దండయాత్రకు కాస్తంత తక్కువ స్థాయిది. దీనికి కార్యకర్తలు, పెద్ద పెద్ద పార్టీ పతాకాలతో వీలయినన్ని రకరకాల బళ్ల మీద నాయకుని వెంట వేలంవెర్రిగా చేసే యాత్ర. దీనికి లక్ష్యం కేవలం రాజకీయ లబ్ధి. కేవలం ఆయా ప్రాంత పాలకుల మీద గొంతు చించుకోవడానికి, నినాదాలతో హోరెత్తిండం దాని లక్ష్యం.రాజకీయంగా తమ స్థిరత్వాన్ని నిరూపించుకోవడానికి, తమ సత్తాను ప్రజలకు, పాలకవర్గీయులకు గట్టిగా తెలియజేయడానికి, తమను మించినవారు వేరెవ్వరూ లభించరన్న ప్రచారం చేసుకోవడంలో ఉవ్వెత్తున భారీ ప్రచారహోరుతో చిన్నా చితకా నాయకులు ఊరేగే యాత్ర. దీనికి కేవలం తమ పార్టీ నీడలో బాగా ప్రశాంతంగా ఉండవచ్చన్న నమ్మకం కలిగించడానికి వీలయినన్ని తిట్ల దండకంతో విపక్షాలమీద విరుచుకుపడే అవకాశం ఉంటుంది.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలను నిర్వీర్యం చేసి అధికారంలోకి రావడానికి బీజేపీ శాయశక్తులా కృషి చేస్తోంది. ఎలాగయినా రెండు రాష్ట్రాల సీఎంలు ప్రజాభిమానాన్ని పొందని నాయకులుగా ప్రచారం చేసి తమ పార్టీయే ప్రజాసంక్షేమాన్ని నిజంగా కోరుకుంటోందన్నది ప్రచార హోరుతో ప్రజల్ని ఆకట్టు కుంటూ అధికారంలోకి వచ్చేయాలన్న ఆకాంక్షతో బీజేపీ రెచ్చి పోయి రాజకీయ యాత్రలు చేపడుతోంది. ఏదో ఒకసమస్యను సృష్టించడమో, ఉన్నదాన్ని కాస్తంత విమర్శల కారం పూసి పాలకపక్షాన్ని మరింత విసిగెత్తించి అసహనాన్ని అనుకూలం చేసుకోవడంలో బీజేపీ నాయకుల మేధోశక్తి మరెవరికీ ఉండదు. అది వారికి వెన్నతో పెట్టినవిద్య. నిన్న మొన్నటివరకూ తెలంగాణాలో భారీ ప్రదర్శనలు, సమావేశాలతో ఊదరగొట్టారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని, పాలనా విధానాన్ని, పథకాల అమలు అన్నింటా ప్రజల్ని మోసం చేశారని ఘాటుగా విమర్శిస్తూ ప్రజల అభిమానాన్ని పొందేందుకు బీజేపీ సీనియర్ నాయకులు కూడా ఢిల్లీ నుంచి తెలంగాణా యాత్రలు చేశారు. అక్కడ మునుగోడు ఉప ఎన్నిక లక్ష్యంతో ప్రజల్ని ఓటర్లను తమ వేపు తిప్పుకోవడానికి వేయాల్సిన వలలన్నీ పన్ని వేశారు, వేస్తున్నారు. ఇపుడు కాస్తంత సమయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాయలసీమ వేపు మరో యాత్రకు బీజేపీ సిద్ధ పడింది. రాయలసీమ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మరోయాత్ర కు రాష్ట్ర బిజేపీ నిర్ణయం తీసుకుంది. ఏపీ బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు యాత్రకు నాయకత్వం వహించనున్నారు. బీజేపీ బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టనున్నారు. 25 చోట్ల బహి రంగ సభలు, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగానూ, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు నాయకులు వివరిం చను న్నారు. కేవలం తమకు దేశంలో ప్రతిపక్షం ఉండకూడదన్న యావతోనే ఇటువంటి యాత్రలతో విపక్షాలను భయాందోళనకు గురిచేయడానికి, ప్రజలను మరింత సందిగ్ధంలో పడేయడానికి పూనుకున్నారేగాని వాస్త వానికి కేంద్రంలో తమ పాలన విషయంలో తలెత్తుతున్న వ్యతిరేకతలను పట్టించుకోవడం మేలు. కానీ వారికి దక్షిణాదిన ఎలాగయినా పట్టు సాధించాలన్న లక్ష్యమే జీవిత లక్ష్యంగా మారింది.

## రైతుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బలరామ్, వైసీపీఇన్చార్జి వెంకటేష్‌ల కృషి ప్రశంసనీయం



చీరాల, ఆగష్టు 30, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, పంపింగ్ స్కీమ్‌కు సంబంధించి న సాగునీరు కలుషితమై, పంటలు పండించుకునేందుకు, రైతులు ఇబ్బంది పడుతున్నారని, తెలిసిన వెంటనే స్పందించడం, ఉన్నతాధికా రులతో మాట్లాడి, సమస్యల సత్వరమే పరిష్కరించేలా, కృషి చేయడం ప్రశంసనీయమని, వ్యవసాయ సలహా మండలి(ఆర్.బి.కె) చైర్మన్ కావూరి రమణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. చీరాల మండలం ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువలో, చీరాల మున్సిపల్ మురుగు నీరు, వ్యర్థాలు కలవటం వల్ల, అక్కాయిపాలెం మరియు గవినివారిపాలెం పంపింగ్ స్కీమ్ పరిధిలోని ఆయ కట్టు భూములు, పంటలు దెబ్బ తింటున్నా యని, ఎమ్మెల్యే బలరాం ఇంచార్జ్ వెంకటేష్ ల సలహా మేరకు, జాయింట్ కలెక్టర్ కి, వేటపాలెం ఆర్ బి కె చైర్మన్ పల్లపోలు శ్రీని వాసరావుతో కలిసి అర్జీ ఇవ్వటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే, వైసిపి ఇంచార్జి ల చొరవతో, రైతుల ఇబ్బందుల ను గుర్తించి, స్పందించిన జేసీ ఆదేశానుసారం, డ్రైనేజీ డి.ఇ. మల్లికార్జునరావు, జే.ఈ. పురు షోత్తం లు, ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ పారుదల ప్రాంతాన్ని పరి శీలించారు.ఏ ఏ ప్రాంతంలో, కాలవలో వ్యర్థాలు మున్సిపల్ మురుగునీరు కలుస్తుందో, ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం ద్వారా, అటు మురుగునీటి పారుదలకు, ఇటు రైతులకు అవసరమైన సాగునీరు, సక్రమంగా అందించేందుకు, ఇబ్బంది లేకుండా ఉంటుందో, తది తర అవకాశాలపై అధికారులతో సమీక్షించారు. విజయనగర్ కాలనీ సెక్రటరీ వాణి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, సభ్యులు మోషే తదితరులతో కలిసి, మురుగునీటి కాలువలను పరిశీలించారు.అధికారులు కొన్ని సూచనలు చేశారు.ఈ కాలువలను కుందేరు వరకు మళ్లీ ఉంచుట లేదా పంపింగ్ స్కీం నీటిని శుద్ధి చేయాలని తెలియజేశారు. ఈ విషయాలను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మరి యు కరణం వెంకటేష్ బాబు ల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

## ఈపూరుపాలెం సచివాలయం పని తీరు భేషుగ్గా ఉంది: జేసీ శ్రీనివాసరావు



చీరాల, ఆగష్టు 30, ప్రజాపాలన : ఈపూరుపాలెం పంచాయతీ పరిధిలోని, సచివాలయాల పనితీరు భేషుగ్గా ఉందని, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు అధికారులను అభినందించారు. చీరాల మండలం, ఈపూరుపాలెం గ్రామ సచివాలయంను, జె సి శ్రీని వాసరావు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భముగా సచివాలయం ద్వారా, అమలు జరుగుతున్న వివిధ పథకాలను, ఎలా అమలయ్యేలా చేస్తున్నారో, సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు, చేస్తున్న కృషిని ఆచరిస్తున్న ప్రణాళికను అభినందించారు.సచివాలయ పని తీరు పట్ల సంతృప్తి వ్యక్త పరచి, మరింత మెరుగుగా ప్రజలకు సేవలు అందించేం దుకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేసి, సలహాలు అందజేశారు. ఆర్డీవో సరోజిని,తహసిల్దార్ ప్రభాకరరావు, ఎంపీడీవో నేతాజీ, ఈవో గౌస్ మొహిద్దిన్ భాషా ల పర్యవేక్షణ బాగుందని అభినందించారు.తొలుత చీరాల మున్సిపల్, రూరల్ పరిధిలోని పలు సచివాలయా లను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమములో చీరాల ఆర్ డి ఓ సరోజిని, చీరాల తహశీల్దారు ప్రభాకరరావు, చీరాల ఎంపీడీఓ నేతాజీ, పంచాయతీ ఈ ఓ గౌస్ మొహిద్దీన్ భాషా, గ్రామపంచాయితి ప్రత్యేక అధికారి, పంచాయితి కార్యదర్శి, విఆర్ఓ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్నా నది పరవళ్లు.. సువర్ణముఖి చిందులు




రామగిరి(శ్రీ సత్యసాయి జిల్లా): ఎగువ ప్రాంతం కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నమ్మ పరవళ్లు తొక్కుతూ పేరూరు చేరింది. దీంతో డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుండటంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఇప్పటి వరకూ ఒకటిన్నర టీఎంసీ దిగువకు వదిలినా పేరూరు డ్యాంకు ఇన్‌ఫ్లో ఏమాత్రం తగ్గలేదని, అందుకే నీటిని ఏకధాటిగా వదలుతున్నట్లు డీఈ వెంకటరమణ తెలిపారు. భారీ వర్షాలతో మూడు దశాబ్దాల తర్వాత పేరూరు డ్యాం నిండుకుండను తలపించగా... గత నెలలో తొలిసారి పేరూరు డ్యాం గేట్లు ఎత్తారు. తాజాగా సోమవారం మరోసారి గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతుండగా.. ఈ సుందర దృశ్యాన్ని తిలకించేందుకు పలు గ్రామాల ప్రజలు డ్యాం వద్దకు వస్తున్నారు.

అగళి: 20 రోజులుగా కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షానికి సువర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు అగళి మండలంలోని మధూడి, ఇరిగేపల్లి, కోడిపల్లి, రావుడి, వడగుంటనపల్లి చెరువుల్లో చేరడంతో నాలుగు దశాబ్దాల తర్వాత అవన్నీ మరువ పారాయి. దీంతో స్థానికులు తండోపతండాలుగా వచ్చి మరువపారుతున్న ప్రాంతాల్లో జలకాలాటలు ఆడారు

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు,ఆగష్టు 30, ప్రజాపాలన : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాల ను తొలగించే విఘ్నేశ్వరుడిగా, భక్తి శ్రద్ధలతో హిందువులు గణనాథున్ని ఆరాధిస్తారన్నారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రా తృత్వాలు వెల్లి విరిసేలా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖశాంతులతో జీవించేలా ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని, రాష్ట్ర ప్రజలకు వినాయకుడు కొత్త వెలుగులు ఇవ్వాలని ప్రార్థించారు. గతంలో కరోనా మహమ్మారి కారణంగా పండుగ అందరూ కలిసి జరుపుకోలేకపోయారని..ఈసారి జాగ్రత్తలు పాటిస్తూ సంతోషంగా గడపాలన్నారు.

## వినాయక చవితి పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




పల్నాడు జిల్లా, నరసరావుపేట. ఆగస్టు,30 : (ప్రజాపాలన ప్రతినిధి): వినాయక చవితి పండుగ ను ప్రజలంతా సంతోషముతో జరుపు కోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా,నరసరావు పేట పట్టణం క్లాక్ టవర్ సెంటర్ సమీపం లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహం వద్ద వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని మెల్ల చెరువు ఫౌండేషన్ సహకారంతో లిటిల్ హాండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి చేతుల మీదుగా ఐదు వేల మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పలు స్వచ్ఛంధ సంస్థలు ఎకో వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నారని అభినందించారు. సమాజ హిత కార్యక్రమాలు చేస్తున్న యువత సేవలను అభినందించారు.అనంతరం ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు జిల్లా అధికారులు, సంస్థ ప్రతినిధులు పునీత్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఝాన్సీ రాణి గారు, సెక్రెటరీ జానకిరామయ్య సొసైటీ సభ్యులు పెద్దపూడి శ్రీనివాస్,స్వర్ణ రాజేంద్ర,కందుల అమర్,దమ్మాటి అశోక్, చుక్కపల్లి కిషోర్.సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి పలనాడు బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల..




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఏకకాలంలో విడుదల చేశారు. ఇంటర్ సప్లి పరీక్షలను ఆగస్టు 3 నుంచి 12 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం 1022 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షల్లో 429 మాల్‌ప్రాక్టిస్ కేసులను నమోదు చేశారు.ఇక ఉత్తీర్ణత శాతం విషయానికొస్తే ఫస్ట్ ఇయర్‌లో జనరల్ విభాగంలో 35 శాతం పాస్ కాగా వొకేషన్‌లో 42 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో జనరల్ విభాగంలో 33 శాతం, వొకేషన్‌లో 46 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోమని అధికారులు సూచించారు.

## 'ప్రభుత్వ తీరుతో ఉద్యోగులకు ఇబ్బందులు'



నరసరావుపేట. ఆగస్టు 30. (ప్రజాపాలన ప్రతినిధి ): బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కి అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్ ఉద్యోగులను ఇబ్బందులు పెడుతు ఉన్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు అన్నారు. రొంపిచర్ల మండలంలోని అచ్చయ్యపాలెంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను అణిచి వేయాలని చూస్తే ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందన్నారు. అతి తొందరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారు ఓట్ల రూపంలో వైసీపీ పార్టీని గద్దె దింపడం తథ్యమని డా. చదలవాడ తెలియజేశారు. తొలుత వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెన్నా బాలకోటిరెడ్డి, మందలపు వెంకట్రావు, గంటా హనుమప్రసాద్, గాడివర్తి రామాంజనేయులు, కొనేటి శ్రీను, మొండితోక రామారావు, చల్లా సుబ్బారావు, కొంగరా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలుడు చికిత్సకు ఆర్థిక సాయం




ఉప్పలగుప్తం (ప్రజా పాలన)బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కు చెందిన విద్యార్థి చికిత్స నిమిత్తం చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, ఉదయ్ ఇన్ ఫ్రా ఎండి,వైసిపి యువజన నాయకులు కుంచే రమణారావు ఆపన్న హస్తం అందించారు. ఉప్పలగుప్తం శాంతి పబ్లిక్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన అధికారి మణికంఠ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు రూ. 25 వేలు చెక్కును మంగళవారం మణికంఠ చదువుతున్న పాఠశాల ప్రిన్సిపల్ చిక్కం శాంతి స్వరూప్ కు ఆ పాఠశాలలో ఫౌండేషన్ ప్రతినిధులు కుంచే బాబులు,పరమట రాజేష్,నాగాబత్తుల రాజ్ కుమార్, నేరేడుమిల్లి బాబి, కుంచే నాని,అర్జునరావు,రవి తదితరులు అందజేశారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం



భీమవరం, ఆగస్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి) :విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు . తాడేపల్లిగూడెం నుండి భీమవరం పట్టణానికి డిఇగా బదిలీపై వచ్చిన రవీంద్రభారతి మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నతశిఖరాలు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుకోవడం వలన తల్లిదండ్రులకు ఆర్థికభారం లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అమ్మఒడి, పూర్తి ఫీజు రియంబర్స్మెంట్, జగనన్న వసతిదీవెన, జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యాకానుక వంటి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూనే మరో ప్రక్క నాడు నేడు పథకంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను అన్ని మౌలిక వసతులతో కార్పొరేట్ స్కూళ్లకు మించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యానికి చేరువ కావాలని ఆయన సూచించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల సమీక్షా సమావేశాలు ప్రతి జిల్లాలో నిర్వహించాలి



నరసరావుపేట. ఆగస్టు 30. (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలలో ప్రతినెల ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఆయా జిల్లాల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలోని బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ను దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. గోదా రమేష్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామానికి విచ్చేసిన ఎస్సీ కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ను మరియు రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు కె. బసవరావును కలిసిన రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆయా జిల్లాలలో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో పురోగతిని మరియు బాధితులకు అందజేసే నష్టపరిహారం అందజేత మరియు ఆయా జిల్లాలలో నియమించే ఉద్యోగాలలో చేపడుతున్న రోస్టర్ విధానంపై మరియు ఎస్సీలపై జరుగుతున్న దాడులు,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు మరియు హత్యలపై అధికారులు నిందితులపై తీసుకున్న చర్యలపై మరియు ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ మరియు ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులలో ఎస్సీలకు జరుగుతున్న వివక్షపట్ల తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో అధికారులతో రివ్యూ నిర్వహించి మరియు రాష్ట్ర వ్యాప్తంగా పౌరహక్కుల దినోత్సవాన్ని ప్రతి నెల చివరివారంలో గతంలో లాగే మరలా కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# అంగన్వాడి సెంటర్ నందు చిన్నారులకు ప్రోటీన్ పౌడర్ పంపిణీ చేసిన జిల్లా అదనపు వైద్యాధికారి భరత్ లక్ష్మి



ఉప్పలగుప్తం (ప్రజా పాలన) :డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానాం వేదాంత కెయిర్న్ మైక్రో ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ అమలులో భాగంగా జనకళ్యాణ్ సంస్థ అధర్యంలో ఎస్. యానాం గ్రామం ఐ మాలపల్లి అంగన్వాడీ సెంటర్ నందు విలేజ్ హెల్త్ డే కార్యక్రమాలు భాగంగా 3 నుండి 5 సంవత్సరాలు వయసు కలిగిన చిన్నారులకు ప్రోటీన్స్ పౌడర్ ను మంగళవారం డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి భరత్ లక్ష్మి చేతులమీదుగా పంపిణి చేయడం జరిగింది. జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ అమలాపురం ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీను మాట్లాడుతు కేయిర్న్ ఎనర్జి, వేదాంత సహకారం తో ఏస్. యానాం గ్రామం లో గత 10 సంవత్సరాలు నుండి విద్యా, ఆరోగ్యం మరియు గ్రామం లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ పనిచెయ్యటం జరుగు తుందని కోవిడ్ వల్ల గత సంవత్సరం గ్రామంలో కార్యక్రమంలు సరిగా చెయ్యకపోవటం, మరియు ఆరోగ్యం పరంగా ఎట్లాంటి కార్యక్రమాలు నిర్వహించడం పోవటంవల్ల పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఎం శిరీష గ్రామం లో గర్భిణీ స్త్రీలు, మరియు అంగన్వాడీ చిన్నారులో ఎక్కువగా పోశాఖహారం లోపం ఉన్నది అని కావున వారికీ పోషకాహారం ఇచ్చినట్లయితే వాళ్లలో రక్త హీనంత మెదలగు ఆరోగ్య సమస్యలు నుండి బయటపడటానికి మరియు ఆరోగ్యవంతమైన బిడ్డ పుట్టటానికి మరియు సులువైన ప్రసవం జరగటానికి ఆస్కారం ఉంటుందని చెప్పడంతోచెయ్యటం పోషకాహారం ని వితరణ ఇవ్వడంజరిగిందని పెద్ద మనసుతో గర్భిణీ స్త్రీలు, మరియు 3 5 ఇయర్స్ చిన్నారుల పోశాఖహార కార్యక్రమాలు నిర్వహిచడానికి ముఖ్య పాత్ర పోషించిన ఎమ్. ఎమ్ శిరీష కి,జన కళ్యాణ్ తరపున ధన్యవాదములు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్. యానాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఎమ్. ఎమ్ శిరీష మాట్లాడుతూ జనకళ్యాణ్ వారు ఇస్తున్న ఈ ప్రోటీన్స్ పౌడర్ 3 నుండి 5 ఇయర్స్ లోపు ఉన్న పిల్లలో పోశాఖహర లోపాన్ని అది గమించుడానికి మరియు పిల్లలో ఎత్తు, బరువు పెరగటానికి బాగా ఉపయోగ పడుతుందని దీన్ని పిల్లలకు రెండూ పూటలు ఒక స్పును పౌడర్ గ్లాస్ పాలు లో కలిపి పాటించటం వల్ల పిల్లలకు బాగా ఉపయోగ పడుతుందని తల్లీలకువివరించటం జరిగింది . ఈ కార్యక్రమం లో ఏ. ఎన్. ఎమ్, ఎస్. కుమారి, జి. జయశ్రీ, అంగన్వాడీ టీచర్ జయమ్మ, ఆశవర్కర్స్ ఈ లక్ష్మి, కే. వెంకటలష్మి, మరియు జనకళ్యాణ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బీర బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి పురస్కరించుకొని వివిధ శాఖల అ ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డిఓ రవీంధ్రావు



నందిగామ ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి: బుధవా రం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్డిఓ రవీంద్రావు వివిధ శాఖల అధికారుల తో సమీక్షా సమావేశం తన కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మా ట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని అందరూ సంతోషంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరుపుకోవాలని ఆయన అన్నా రు వివిధ శాఖ అధికారులతో సమన్వయపరిచి తీ సుకోవలసిన జాగ్రత్తలపై ఆయన చర్చించారు ఈ కా ర్యక్రమంలో డిఎస్పి నాగేశ్వరరెడ్డిడివిజన్ లోగల త హసీల్దార్లు,,ఫైర్ డిపార్ట్మెంట్ ,ఎలక్ట్రికల్, ఇంజనీర్ ది బ్బయ్య , పులిచింతల,ఎఇ మున్నేరు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## ఎన్నికలకు సిద్ధంకండి: మాజీఎమ్మెల్యేతంగిరాలసౌమ్య



నందిగామ ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో కా ర్యాలయంలో మంగళవారం వీరులపాడు మండల తె దేపా నేతలు బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఎలక్షన్స్ కు ఎన్నికలకు అందరూ సమాయత్తం అవ్వాలని ఇం కా చాలా తక్కువ సమయమే ఎన్నికలకు ఉందని అ న్నారు. అధికార పార్టీ నాయకులు వాలంటీర్ వ్యవస్థ ను అడ్డుపెట్టుకొని ఇప్పటికే ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్ ఐడి కి ఆధార్ అనుసంధానం చేయాలి తిరుగు తున్నారు. అలా వచ్చిన వాలంటీర్ ను మీ కు ఎవరు ఈ హక్కు ఇచ్చారు అని అడగమన్నారు. ఓటరు స మాచారం విషయాలపై తరచు నాయకులతోచర్చలు జరుపుతాను, సమావేశాలు నిర్వహిస్తాను అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో తెదేపా నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు

## వాలంటీర్లు చేస్తున్న అస్తవ్యస్త పనులపై ఆర్డిఓ రవీంద్రరావుకి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి:కోర్టు ఆ దేశాలను, ఎన్నికల కమీషన్ నిబంధలను సైతం లెక్కచేయకుండా గ్రామాలలో/వార్డులలో వాలంటీర్ వ్యవస్థ చేస్తున్న అస్తవ్యస్త పనులను వెంటనే నిలుపు దల చేయాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు అనంతరం తహ శీల్దార్ కి నియోజకవర్గ 222 పోలింగ్ స్టేషన్ అధికా రుల వివరములు ఇవ్వమని కోరుతూ వినతిపత్రం అందజేసి మాట్లాడుతూఎన్నికల కమిషన్ చాలా స్ప ష్టంగా చెప్పింది ఆదేశాలు ఇచ్చింది వాలంటీర్లు ఈ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అవ్వకూడదనిఅయినా సరే ఆ నిబంధనలు ఉల్లంఘిస్తూ గ్రామాల్లో స్వచ్ఛందంగా తిరుగుతూ మీ ఆధార్ కార్డు ఇవ్వండి అనుసంధానం చేస్తాం అని కొంత మందికి మెసేజ్ లు పంపడంఆఖరికి కౌన్సిలర్ల కి కూడా నేరుగా ఫోన్ లు చేస్తున్నారు.. ఇప్పటికయినా అధికారులు మేల్కొని ఆ వాలంటీర్లు మీద చర్యలు తీసుకోవాలిలేదంటే దీ నిమీద కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చ రించారు.

## అమలాపురంలో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ



అమలాపురం (ప్రజాపాలన) :అమలాపురం పట్టణంలో రావులచెరువు వద్ద ఉన్న విగ్నేశ్వర స్వామి వారి ఆలయం వద్ద జల్లి సుజాత సౌజన్యంతో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి ,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు వంటేద్దు వెంకన్నాయుడు చేతులుమీదగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసమే వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## మనం గెలవాలంటే

"మన సంస్థలను మనమే నిర్మించుకోవాలి "

బహుజన రాజ్యాధికార స్థాపనకు ప్రజాపాలన పేపర్ ని నియోజకవర్గాల వారీగా కనీసం 10 పేపర్లు అంతకంటే ఎక్కువ పేపర్లు ఆయా నియోజకవర్గాల్లో వెళ్ళేటట్టుగా నాయకులు బాధ్యత తీసుకునేటట్టుగా చేయవలెను.

బాధ్యత తీసుకునే వారికి వారి ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ లో 60 శాతం వారికి ఇవ్వబడును.

ఈ దిగువన తెలిపిన నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు..

మిగిలిన వారు కూడా బాధ్యత తీసుకోగలిగితే మన వాయిస్ వెళ్లి గెలవడానికి సహాయకారిగా ఉంటుంది.

**Sivabhagyarao Bahujan IRS-vrs**
Chairman
**Prajapalana**

Jai puley Jai Bheem Jai bharath

ఈ దిగువ తెలిపిన పార్స్ సభ్యులకు ప్రజాపాలన పేపరు పంపబడును

| S.NO | NAME | DESIGNATION | PLACE |
|---|---|---|---|
| 1 | DR. Guduru Seethamahalaxmi | CWC MEMBER, AP State Incharge PARS | Vizag |
| 2 | Gunji Narasimharao | CWC MEMBER, PARS | Nellor |
| 3 | Dr. P.Paramasivan | State Vice President, Tirupathi & Chittoor PARS | Tirupathi |
| 4 | Nammi Apparao | PARS AP State Co-ordinator | Vijayawada |
| 5 | A. Balaram | AP State Co-ordinator, PARS | Pileru |
| 6 | K.Vara Prasad | AP State Secretary, Retd Teachers Vibhagamu, PARS | Bapatla |
| 7 | S.Tirupal | AP State Secretry,NGO Vibhagamu Ananthapur & Hindupur PARS | Ananthapur |
| 8 | Dasari Shyam Living Stone | Vice President, Retired Teachers Vibhagamu PARS | Bapatla |
| 9 | Kagita Achyut Puley | AP State Secretary Eluru, Machilipatnam PARS | Eluru |
| 10 | Repudi Doraka Vani | State Secretary,Humanrights Vibhagamu, Guntur &Narsaraopeta PARS | Guntur |
| 11 | Jada Vijay Kumar | Parliament President, Retd Employees Vibhagamu, PARS | Ongole |
| 12 | Mundlapati Pichiah | President,Badvel Assembly PARS | Badvel |
| 13 | P.Prakasham | Branch Manager,Sneha MACS Ponnur | Ponnur |
| 14 | Sudheer | Reporter | Narasaraopeta |
| 15 | Ratna Raju | Reporter | Nandigama |
| 16 | A.Punnarao | CEO, SNEHA MACS | Vizag |
| 17 | Ch. Chiranjeevi | Sneha Club, Ex Governor | Vizag |
| 18 | Katikala Ravi Kumar | AP State Co-ordinator, PARS | Guntur |
| 19 | P.Anand | Accounts Assistant Officer, AP Genco | Nellor |
| 20 | Kakani Prasada Rao | Assembly President, PARS | Penamalur |
| 21 | Loda Apparao | Assembly President, PARS | Rajamundry Rural |
| 22 | Stalin Babu | Assembly President, PARS | Prattipadu |
| 23 | Jakkala Krupa kumar | Presidnent of Minority section | Prodduturu |
| 24 | Kamalapuram Kiran | President of Ex.Service Man section | Jammalamadugu |
| 25 | Kommalapati Anjaneyulu | President of Building Construction Union | Kamalapuram |
| 26 | Gollapalli bhaskar | President of Education Vibhagamu | Kadapa Dist |
| 27 | Suneetha | President of Women's Vibhagamu | Pileru |
| 28 | Gangadhar rao Nukasani | Pars | Ongole |
| 29 | Nagendra Nayak | State Secretary of Engineering Vibhagamu | Kadapa |
| 30 | Bima Mahesh | Reporter | Amalapuram |
| 31 | Sri Savarala Ganesh | President of the Unorganized Labor Union | Division Chodavaram |
| 32 | P.Siddartha Ambedkar | Coordinating committee of Youth Associastions | Malkapuram |
| 33 | Ravada Satyanarayana | President of Unorganized sector workers union | Nathavaram |
| 34 | D.siva | Blood donors vibhagamu working president | Thagarapuvalasa |
| 35 | Sri Uppina Valasa Rao | President of youth organization | Srihari puram |

Please contact this No:8886022523 Krishna veni , Appajee 9000621111 (Prajapalana Telugu Daily)

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 31, ఆగష్టు 2022

## నియంత పక్షాన నిలిచిన పాపం!

0ఉక్రెయిన్ భూభాగంలోకి రష్యా యుద్ధట్యాంకులు చొరబడి, ఉక్రెయిన్ పల్లెలూ పట్టణాలను రష్యా యుద్ధవిమానాలు నేలమట్టం చేయడం ఆరంభించి ఐదునెలలు గడిచాయి. ఇది ఒక భయానక యుద్ధం, మానవ విషాదం. ఈ రక్తపాతంలో 20వేల మంది రష్యన్ సైనికులు మరణించారు. ఉక్రెయిన్ సైనికదుస్తుల్లో కన్నుమూసిన వారు ఇంతకు రెండురెట్లుంటారు. అన్యాయంగా చనిపోయిన పౌరుల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. లక్షలాదిమంది ఉక్రెనియన్లు మాతృభూమిని విడిచి, గత్యంతరం లేక ఇతరదేశాలకు కట్టుబట్టలతో వలసపోయారు. ఉక్రెయిన్ సర్వనాశనమైపోయింది. ధ్వంసమైన దేశాన్ని పునర్ నిర్మించడం దాదాపు అసాధ్యం. యుద్ధం ముగిసినా కూడా, దానిని గతకాలపు స్థితికి తీసుకుపోవడానికి దశాబ్దాలు పడుతుంది. మరొకవైపు రష్యన్ల జీవితాలు కూడా అతలాకుతలమైపోయాయి. పశ్చిమదేశాల ఆంక్షలవల్ల, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేస్తున్న ఈ యుద్ధంతో వచ్చిన ఆర్థిక ఉపద్రవం వల్ల రష్యన్లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నారు. ఒక మనిషిగా, ఈ విస్తృత మానవసమాజంలో ఒకడిగా ఈ బీభత్సం నన్ను కుదిపేస్తున్నది. పట్టణాలను తుడిచిపెట్టేయడం, ఆస్పత్రులు, జనావాసాలు అన్న విచక్షణ లేకుండా బాంబులు కురిపించడం, ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయడం ద్వారా రష్యన్ సైన్యం తీవ్ర రాక్షసత్వాన్ని కనబరుస్తున్నది. ఇదంతా చూస్తున్నప్పుడు ఒక భారతీయుడిగా మన ప్రభుత్వం ఈ దుర్మార్గాన్ని ఖండించకపోవడం, రష్యా దౌష్ట్యాలను ప్రశ్నించకపోవడం నన్ను నిర్ఘాంతపరుస్తున్నాయి. ఫిబ్రవరిలో ఈ యుద్ధం ఆరంభమై, మార్చినెలంతా కొనసాగుతున్నప్పుడు కూడా భారతదేశం వేచిచూసే ధోరణితోనే వ్యవహరించింది. ఈ విధ్వంసం ఎంత కాలం కొనసాగుతుందనే విషయంలో అప్పటికి స్పష్టత లేదు. త్వరలో ముగిసిపోవచ్చుననే భ్రమలుకూడా అప్పట్లో ఉండేవి. కానీ, మార్చిదాటి ఏప్రిల్, ఏప్రిల్ కూడా గడిచి మే నెల ప్రవేశిస్తున్నకొద్దీ రష్యా దమనకాండ మరింత పెరిగింది, వినాశనం హెచ్చింది. ఈ దశలో కూడా మనం తటస్థత పేరిట మౌనంగా ఉండటం సబబేనా? పశ్చిమదేశాల దుర్నీతి కారణంగానే ఈ యుద్ధం మొదలైందన్న వాదన సరైనది కాదు. నాటోలో చేరకుండా ఉక్రెయిన్‌ను నిలువరించడానికే పుతిన్ ఈ యుద్ధం చేశాడన్న వాదనలో ఎంత డొల్లతనం ఉన్నదో ఈ బీభత్సం చూస్తున్నవారికి ఈ పాటికే తెలిసొచ్చి ఉండాలి. తన అభీష్టానికి వ్యతిరేకంగా స్వతంత్రంగా నిలిచినందుకు, తనకు లొంగిరానందుకు ఉక్రెనియన్లకు ఆయన తీవ్ర రక్తపాతంతో బలమైన గుణపాఠం చెప్పదల్చుకున్నాడు. రష్యా అధ్యక్షుడు తనను తాను మధ్యయుగాలనాటి చక్రవర్తుల ఈ కాలపు అవతారంగా భావించుకుంటున్నాడు. రష్యా చుట్టుపక్కల దేశాలన్నింటినీ ఏకం చేసి, వాటిని అతిశక్తివంతమైన ఓ చక్రవర్తిలాగా ఏలాలని కోరుకుంటున్నాడు. ఈ కలని నిజం చేయడానికి ఆయనా, ఆయన సైన్యమూ ఎంతకైనా తెగిస్తున్నారు. ఉక్రెనియన్లనే కాదు, రష్యన్లను కూడా బలిపెట్టడానికి సిద్ధపడుతున్నారు. పుతిన్ వైఖరిని తెలియచెప్పే ఒక్క ఉదాహరణ చూడండి. ఉక్రెయిన్ ఓడరేవుల్లో నిలిచిపోయిన కోట్లాది టన్నుల గోధుమలను ఎగుమతిచేసేందుకు వీలుగా ఇటీవల అంతర్జాతీయ వేదికల మధ్యవర్తిత్వం నడుమ, కొన్ని దేశాల చొరవతో ఓ అవగాహన కుదిరింది. యావత్ ప్రపంచానికీ ఉపకరించే నిర్ణయం ఇది. ఎగుమతులకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు ఉక్రెయిన్, రష్యాలు అంగీకరించి సంతకాలు చేశాయి. కానీ, సంతకం చేసిన వెంటనే పుతిన్ యుద్ధవిమానాలు ఉక్రెయిన్‌లోని ఒడెస్సా ఓడరేవుమీద బాంబుల వర్షం కురిపించి దానిని నాశనం చేశాయి. ఉక్రెనియన్లు మారుపేరుతో ఉన్న రష్యన్లేననీ, అందువల్ల వారిని మాతృభూమితో కలపాలని పుతిన్ నమ్ముతున్నాడు. వారిని నాశనం చేసైనా సరే ఆ లక్ష్యం నెరవేర్చుకోవాలని అనుకుంటున్నాడు. కానీ, ఈ ఐదునెలల కాలంలో ఉక్రెనియన్ల జాతీయతాస్ఫూర్తి ఎంత బలమైనదో కొట్టొచ్చినట్టు కనిపించింది. తమను తాము రష్యన్లకు పూర్తి భిన్నమైన, ప్రత్యేకమైన, స్వతంత్ర సమూహంగా ఉక్రెనియన్లు భావిస్తున్నారు. తమ గుర్తింపును నిలబెట్టుకోవడానికి సిద్ధపడ్డారు. అందులో భాగంగా ప్రాణాలు కోల్పోవడానికి కూడా వారు వెనుకాడటం లేదు. రష్యా చొరబాటుకు ముందు ఉక్రెనియన్లలో ఎక్కువమంది రష్యాతో తమకుగల సాన్నిహిత్యాన్ని, సాంస్కృతిక బంధుత్వాన్ని గుర్తుచేసుకోవడానికి, అవసరమైతే గట్టిగా చెప్పుకోవడానికి ఏమాత్రం సందేహించలేదు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. అత్యధికులు, చివరకు రష్యన్ భాష మాట్లాడే ఉక్రెనియన్లు కూడా రష్యాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దానితో కలిసే ఊసు ఎత్తితే మండిపడుతున్నారు. జాతీయత విషయంలో ఉక్రెనియన్లు కనబరుస్తున్న ఈ అపారమైన ప్రేమ చూసినప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు తిరగబడిన ఘట్టం గుర్తుకు వస్తుంది. దానితో పాటు, అప్పట్లో భారతదేశం నిర్వహించిన పాత్ర కూడా జ్ఞప్తికి వస్తుంది. సామ్రాజ్యవాద శక్తులతో వందల ఏళ్లు పోరాడి స్వాతంత్ర్యం సంపాదించుకున్న దేశంగా మనం వెనువెంటనే వియత్నాం ప్రజల ఆకాంక్షలు గుర్తించి, గౌరవించాం. అమెరికా దౌష్ట్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వారి పక్షం వహించాం. 1960లలో మనం తీవ్ర దుర్భిక్షంలో ఉంటూ, అమెరికా ఆర్థిక, సైనిక కటాక్షం మీద పూర్తిగా ఆధారపడివున్న స్థితిలో కూడా ఈ నిర్ణయం తీసుకున్నాం. వియత్నాంలో అమెరికా దుశ్చర్య నైతికంగానూ, రాజకీయంగానూ సరికాదని ఎత్తిచూపడానికి మనం అప్పుడు ఏమాత్రం సంశయించలేదు. మరొక సమీపగతాన్ని కూడా ఇక్కడ గుర్తుచేసుకోవాలి. 1970లలో అప్పటి పశ్చిమపాకిస్తాన్ తనను ఆర్థికంగా దోచేస్తూ, అణచివేస్తూ, వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నందుకు తూర్పు పాకిస్థాన్ నిత్యం రగులుతూండేది. తూర్పు పాకిస్థాన్‌లోని బెంగాలీ జాతీయవాదం తమపైన బలవంతంగా రుద్దుతున్న ఇస్లామిక్ గుర్తింపును భరించలేకపోయింది. తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలనీ, అందుకు తమకంటూ ఓ స్వతంత్రదేశం కావాలనీ తూర్పు పాకిస్థాన్ ప్రజలు కోరుకున్నారు. కానీ, ఇస్లామాబాద్ సైనికపాలకులు ఈ తూర్పు బెంగాలీలు పాకిస్థానీయులే తప్ప, మరొకటి కాబోరనీ, అయ్యేందుకు వీల్లేదనీ నమ్మారు. బెంగాలీల ఆకాంక్షలను తొక్కేస్తూ, తిరుగుబాట్లను తీవ్రంగా అణచివేయడంద్వారా తమ వాదన నిజం చేయగలమని భ్రమపడ్డారు. కానీ, అంతిమంగా భారతదేశం జోక్యం చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడి, బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. పాకిస్థానీయులకు బంగ్లాదేశీలు ఎవరో, రష్యన్లకు ఉక్రెనియన్లు అంత. ఒక స్వతంత్ర జాతీయతా భావం ఉన్నవారు తమకంటే మరింత శక్తిమంతమైనవారు మనమంతా చారిత్రకంగా, సాంస్కృతికంగా ఒక్కటేనన్న అసత్యవాదనలతో ఆధిపత్యం చెలాయించే ప్రయత్నాలు చేస్తున్నప్పుడు ఎంతమాత్రం సహించలేరు. బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్ దుశ్చర్యలను నిలువరించడం, శరణార్థులుగా వచ్చిన లక్షలాదిమందికి ఆశ్రయం కల్పించడం, అవసరమైన దశలో పరిమిత సైనికశక్తిని ప్రయోగించి విముక్తి ప్రసాదించడం భారతదేశం తీసుకున్న సరైన, సవ్యమైన చర్యలు. ఉక్రెయిన్ విషయంలో మనం ఈ రకంగా సాయపడటం సాధ్యం కానేకాదు.

# ‘మద్దతు’కు ఇదీ మంచిమార్గం!




ఉత్పత్తి వ్యయం ఉరితాడు అయితే ఎలా? ఐదు దశాబ్దాల క్రితం హరిత విప్లవంతో పంటల దిగుబడులు పెరిగాయి. ముఖ్యంగా ఆహార ధాన్యాలు అయిన వరి, గోధుమ ఉత్పత్తులు సమృద్ధమయ్యాయి. దిగుబడులను పెంచేందుకు రైతులు రసాయనిక ఎరువులను విరివిగా వాడడం ప్రారంభించారు. చీడ పీడ నివారణకు క్రిమి సంహారక మందుల వినియోగం అనివార్యమయింది. దీంతో ఉత్పత్తి వ్యయం బాగా పెరిగిపోయింది. రైతుల సహాయార్థం 1967లో ‘కనీస మద్దతు ధర’ (ఎంఎస్‌పి) విధానాన్ని ప్రవేశపెట్టారు. రెండు సమాంతర లక్ష్యాలు ఉన్న విధానమది. అవి: రైతులకు ఆదాయ భద్రతబీ వినియోగదారులకు ముఖ్యంగా పేదలకు ఆహారభద్రత సమకూర్చడం. ఈ లక్ష్యాల పరిపూర్తికి కనీస మద్దతు ధర వ్యవస్థ ఇతోధికంగా తోడ్పడింది. 1990వ దశకం మధ్యనాళ్ల దాకా ఈ పరిస్థితి కొనసాగింది. అయితే అదే కాలంలో ఆరంభమైన ఆర్థిక సంస్కరణలతో ఆ లక్ష్యాల ప్రభావశీలత క్రమంగా తగ్గిపోయింది. కనీస మద్దతు ధర అంశం ప్రస్తుత రైతాంగ ఆందోళనలకు ఎందుకు కేంద్ర బిందువుగా ఉన్నదో విశదీకరించి, రైతులకు ఆదాయ భద్రతను కల్పించే కనీస మద్దతు ధరను నిర్ణయించేందుకు దోహదం చేసే కొత్త ఆర్థిక సూత్రాన్ని సూచించడమే ఈ వ్యాస లక్ష్యం. కనీస మద్దతు ధర విషయమై రైతు ఉద్యమాలు 2014 తరువాత ఎందుకు ముమ్మరమయ్యాయి? అన్నదాతల ఆందోళనలకు కారణాలు సహేతుకమైనవేనా? రాజకీయ ప్రమేయాలను పక్కన పెడితే ఐదు న్యాయబద్ధమైన కారణాలు ఉన్నాయని చెప్పవచ్చు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం తమ శ్రేయస్సుకు విస్తృత చర్యలు చేపట్టగలదని రైతులు ప్రగాఢంగా విశ్వసించారు. ఆ ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలు వారిలో ఆ ఆశలను పురిగొల్పాయి. కనీస మద్దతు ధరకు సంబంధించి డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలుపరుస్తామని మోదీ వాగ్దానం చేశారు. ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయించాలనేదే ఆ సిఫారసు. అప్పటికి దశాబ్దకాలంగా అలాంటి డిమాండ్ చేస్తున్న రైతులు మోదీ హామీతో ఆనందభరితులయ్యారు. 2014 పూర్వపుస్థాయి కంటే చాలా అత్యధిక స్థాయిలో కనీస మద్దతు ధరను మోదీ ప్రభుత్వం నిర్ణయించగలదని రైతులు విశ్వసించారు. అయితే వారికి ఆశాభంగం కలిగింది. కనీస మద్దతు ధరల్లో పెరుగుదల రేటు 2014 అనంతరం వాస్తవంగా అంతకు పూర్వం పెరుగుదల రేటు కంటే తక్కువగా ఉన్నది! ఉదాహరణకు వరి పంటకు సంబంధించిన కనీస మద్దతు ధరను తీసుకోండి. 2007–08 నుంచి 2013–14 సంవత్సరాల మధ్య 100 శాతం కంటే అధికంగా పెరిగింది. అయితే 2013–14 నుంచి 2021–22 సంవత్సరాల మధ్య దాని పెరుగుదల కేవలం 48 శాతం మాత్రమే. మిగతా పంటల విషయంలో కూడా ఇటువంటి తేడాయే 2014కు ముందు, ఆ తరువాత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ వ్యత్యాసాన్ని రైతు సంఘాల నాయకులు స్పష్టంగా గుర్తించారు. ఉత్పత్తి వ్యయానికంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయిస్తున్నప్పుడు దాని అదనపు పెరుగుదల 2014 అనంతరం, అంతకు ముందు పెరుగుదలలో కేవలం సగంగా మాత్రమే ఎందుకు ఉంటుందని వారు తీవ్రంగా ప్రశ్నించ సాగారు. వాస్తవానికి ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయించడంలో 2014 పూర్వపు పద్ధతులనే అనుసరించినట్టయితే దాని పెరుగుదల చాలా అధికంగా ఉండి తీరాలి. కానీ అలా జరగలేదు. ఎందుకని? పొరపాటు ఎక్కడ జరిగింది? రెండో కారణం 2014 అనంతరం ఉత్పత్తి వ్యయాన్ని గణించడంలో అనుసరించిన పద్ధతిని సవరించడం. ఇదొక వివాదానికి కారణమయింది. కనీస మద్దతు ధరను వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ నిర్ణయిస్తుంది. ఉత్పత్తి వ్యయం ఒక కీలక నిర్ణాయక అంశం. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరను ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం అధికంగా నిర్ణయించాలి. ఉత్పాదకాల ఖర్చులు, రుణాన్ని వాయిదా పద్ధతులలో చెల్లించడం, నిర్వహణ మూలధనంపై వడ్డీ, కుటుంబ శ్రమ విలువ, భూమి కౌలు విలువ, స్థిర మూలధనంపై వడ్డీ, సాగు భూముల నిర్వహణ వ్యయాలు మొదలైన వాటి మొత్తం కంటే కంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధర ఉండాలి. 2014 అనంతరం ప్రధాన పంటలు అన్నిటికీ కనీస మద్దతు ధరను ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం అధికంగా నిర్ణయిస్తున్నట్టు మోదీ ప్రభుత్వం చెబుతూ వస్తోంది. అయితే ఉత్పత్తి వ్యయాన్ని గణించడంలో రెండు ప్రధాన అంశాలను మినహాయించారు. అవి: స్థిర మూలధనంపై వడ్డీ, సాగు భూముల నిర్వహణకు రైతులు భరిస్తున్న వ్యయాలు. భూమి వాస్తవిక కౌలు విలువపై ఒక నిర్దిష్ట గరిష్ఠ పరిమితి విధించారు. ఈ దృష్ట్యా సవరించిన గణన పద్ధతి ప్రకారం ఉత్పత్తి వ్యయాలను తక్కువగా అంచనా వేశారు. ఉత్పత్తి వ్యయానికి సంబంధించిన ఈ తక్కువ అంచనాల ప్రాతిపదికనే కనీస మద్దతు ధరను నిర్ణయిస్తున్నారు! 2014 అనంతరం ఉత్పత్తి వ్యయం ఇతోధికంగా పెరగడం మూడో కారణం. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగాయి. అంతేకాకుండా వ్యవసాయ కూలీ రేట్లు 2008–21 సంవత్సరాల మధ్య రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. ఇటీవలి సంవత్సరాలలో ప్రధాన పంటల దిగుబడులు ఎదుగూ బొదుగూ లేకుండా నిలిచిపోవడం నాలుగో కారణం. ఉదాహరణకు 2014 అనంతరం వరి పంట దిగుబడులు ఏటా సగటున ఒక శాతం మేరకు పెరుగుతుండగా పత్తి ఉత్పత్తిలో ఎటువంటి మార్పు లేదు. గోధుమ దిగుబడులు ఏటా సగటున 2.5 శాతం మేరకు పెరుగుతున్నాయి. పంట దిగుబడులు స్వల్పంగా ఉన్నప్పటికీ వాటి ఉత్పత్తి వ్యయాలు మాత్రం తక్కువగా ఉండవు. ఈ వాస్తవం దృష్ట్యా కనీస మద్దతు ధర కనీసం ద్రవ్యోల్బణం రేటుకు మించి ఉండాలి. అలాగే నిర్దిష్ట సంవత్సరంలో అదనపు ఉత్పత్తి వ్యయాలను కూడా పరిగణనలోకి తీసుకుని తీరాలి. ఈ ప్రకారం నిర్ణయించిన కనీస మద్దతు ధరే రైతులకు లబ్ధి చేకూర్చగలదనేది స్పష్టం. మరి ద్రవ్యోల్బణం రేటుతో పోల్చితే కనీస మద్దతు ధర పెరుగుదల రేటు తక్కువగా ఉండడమే రైతుల ఆందోళనలకు ఐదో కారణం. కనీస మద్దతు ధర పెరుగుదల ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే అది మద్దతు ధరలో నిజమైన పెరుగుదల అవుతుంది. ఈ దృక్కోణం నుంచి చూసినప్పుడు 2014–21 సంవత్సరాల మధ్య కనీస మద్దతు ధర సగటు వార్షిక పెరుగుదల రేటు, సగటు వార్షిక ద్రవ్యోల్బణం రేటుకు ఇంచుమించు సమానంగా ఉంటోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 2014 అనంతరం కనీస మద్దతు ధర ఆధారంగా రైతుల ఆదాయంలో నిజమైన పెరుగుదల పూర్తిగా పూజ్యం. కనీస మద్దతు ధరలో పెరుగుదల ద్రవ్యోల్బణం ప్రభావంతో నిరర్థకమైపోతోంది. కనీస మద్దతు ధరను నిర్ణయించడంలోనూ ఉత్పత్తి వ్యయాన్ని గణించే విధానంలో మార్పుల విషయంలోనూ ఇటీవలి ధోరణులపై రైతుల ఆందోళన తీవ్రమవుతున్న దృష్ట్యా ఒక కొత్త ఆర్థిక సూత్రం ప్రాతిపదికన ఎంఎస్‌పిని పారదర్శకంగా నిర్ణయించాల్సిన అగత్యమున్నది. వ్యవసాయేతర రంగాలలో లభించే ఆదాయ స్థాయితో వ్యవసాయ రంగంలో లభించే ఆదాయ స్థాయిని దాదాపు సమతూకంగా ఉండేటట్లు చేయడానికి సత్వరమే ఒక కొత్త కనీస మద్దతు ధర విధానాన్ని ప్రవేశపెట్టాలి. కనీస మద్దతు ధర వ్యవస్థలో రైతుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి– ఉత్పత్తి వ్యయాల ప్రాతిపదికన కాకుండా ద్రవ్యోల్బణం ఆధారంగా కనీస మద్దతు ధరను నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టాలి. ఉత్పత్తి వ్యయాల ప్రాతిపదికన కనీస మద్దతు ధర నిర్ణయ ప్రక్రియ రాను రానూ సంక్లిష్టమైపోతూ అసంబద్ధమవుతోంది. ద్రవ్యోల్బణం రేటు ఆధారంగా కనీస మద్దతు ధరను నిర్ణయించినప్పుడే రైతులకు ఆదాయ భద్రత సమకూరుతుంది. ఆర్థిక వ్యవస్థలోని ఇతర శ్రామికులతో సమానంగా రైతులకూ ఆర్థిక భద్రత సమకూరుతుంది. కొత్త కనీస మద్దతుధర విధానాన్ని రూపొందించి, అమలుపరిచే బాధ్యతను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు అప్పగించాలి. ఇక రెండోది– రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్న విధంగా ద్రవ్యోల్బణ ఆధారిత కొత్త కనీస మద్దతు ధరకు, దాని నిర్ణాయక ప్రక్రియకు చట్టబద్ధత కల్పించాలి. ఇందుకు కనీస మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలి. ఇదే జరిగితే 1967లో కనీస మద్దతు ధరను ప్రవేశపెట్టిన తరువాత ఆ విధానంలో ఆ చట్టం ఒక బృహత్తర విప్లవాత్మక మార్పుకు దోహదకారి అవుతుంది.

# ఏది నేరం? ఏది క్షమాపణ?

ఈరోజుల్లో, మనమొక వింత పరిస్థితుల్లో సమాజం కదలడం చూస్తున్నాం. దేన్ని నేరమంటామో నిర్వచించుకోలేని విచిత్ర స్థితిలోకి వెళుతున్నామా అని అనిపిస్తోంది. నేరం అనే పదానికి దేశం పునర్నిర్వచనం వెతుకుతున్నట్టు ఉంది. బిల్కిస్ బానో ఉదంతం దేశాన్నే కాదు, మానవత్వం ఉన్న ప్రతి మనిషిని కదిలించేది. ఇరవై సంవత్సరాల క్రితం గోధ్రా అనంతర దాడులు జరిగినప్పటికీ, పాలమ్ముకుని బతికే ముస్లిం కుటుంబానికి చెందిన బిల్కిస్ బానో 21 ఏళ్ళు నిండిన, ఐదు నెలల గర్భవతి. పసిగుడ్డు లాంటి ఒక కూతురు ఆమె చేతిలో ఉంది. ఆమెపై ఇరవై–ముప్పై మంది పాశవికంగా దాడి చేసి, ఆమె చేతిలోని చిన్న బిడ్డ తలను రాతితో మోది చంపేశారు. ఆమెపై మూకుమ్మడి అత్యాచారం చేశారు. అప్పటికే ఆమె కుటుంబంలో ఎనిమిది మందిని కిరాతకంగా చంపేసి ఉన్నారు. స్పృహ తప్పిపోయి బిల్కిస్ బానో నగ్నంగా పడి ఉంటే ఎవరో ఒక మహిళ ఆమెకు నీళ్ళిచ్చి, కప్పుకోడానికి ఒక గుడ్డ ఇచ్చింది. అటుగా వెళుతున్న ఓ పోలీసును బిల్కిస్ బానో బతిమాలి సహాయం తీసుకుని పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి ఫిర్యాదు చేసింది. ఈ ఉదంతం అంతా చూస్తే ఒక మనిషిని జంతువు కన్నా హీనంగా హింసించడం, ‘మాబ్ జస్టిస్’ పేరుతో అమాయకులను నిర్దాక్షిణ్యంగా చంపడం కనిపిస్తుంది. ‘%ఘుతీవర్ శీట్ ష్ట్రవ త్ఘుతీవ%’ కింద క్వాలిఫై చేయడానికి పూర్తి అర్హత కలిగిన నేరం ఇది. మానవ సమాజంలో నేరస్థుడిని చంపకుండా నేరాన్ని నిర్మూలించడం ఒక ఆదర్శం అయితే –దానివైపు మనం ఇంకా ఎంతో దూరం నడవాల్సి ఉంది. ఈ లోపు ఒకటే తరహా నేరాన్ని ఒక్కోరకంగా ట్రీట్ చేయడానికి వీల్లేదు. ఈ %ఘుతీవర్ శీట్ ష్ట్రవ త్ఘుతీవ% నేరంలో జంతువులుగా ప్రవర్తించిన నేరస్థులకు ఉరిశిక్ష పడకపోగా, జీవితఖైదు మాత్రమే పడింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ చొరవతో సీబీఐ కోర్టుకు వెళ్ళిన ఈ కేసులో, తలలు లేని మొండేలు చితికి ఉండడం వల్ల కోర్టు ఆమె కుటుంబసభ్యుల హత్య కేసు విషయంలో మాత్రం ముద్దాయిలను నిర్దోషులుగా ప్రకటించింది. ఇక, తీర్పును ఎత్తిపట్టిన సుప్రీంకోర్టు శిక్ష ఖరారు చేస్తూ, 50 లక్షలు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నష్టపరిహారంగా ఇవ్వమంటే, బిల్కిస్ బానో అది తిరస్కరించింది. అటువంటి తీవ్రమైన నేరంలో శిక్ష పడిన ముద్దాయిలను 75వ స్వాతంత్ర్య దినోత్సవ సంతోష సంబరాల సందర్భంగా ‘రెమిషన్’ పేరుతో ‘క్షమాపణ’ ‘ఉపశమనం’ ‘రాయితీ’ కల్పించి ప్రభుత్వం దోషులను జైలు నుంచి విడుదల చేసింది. నిజానికి జూన్ 10న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొన్ని కేటగిరీలకు ప్రత్యేక ‘రెమిషన్’ ఇవ్వమని ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ఇందులో రేప్, టెర్రరిజం, హ్యూమన్ ట్రాఫికింగ్, చైల్డ్ అబ్యూజ్ లాంటి నేరస్థులనే కాక, ఉరిశిక్ష, జీవిత ఖైదు పడిన వారిని కూడా మినహాయించారు. అయితే, ‘జైళ్ళు’ రాష్ట్ర జాబితా కనుక, ఆర్టికల్ 161 ప్రకారం ఆయా రాష్ట్ర గవర్నర్లకు ‘రెమిషన్’ ఇచ్చే అధికారాలు ఉన్నాయి. అప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసివున్నందున గుజరాత్ ప్రభుత్వం దానిని అడ్డు పెట్టుకుని ఈ రెమిషన్ ఇచ్చినట్టుగా అగుపిస్తుంది. అదే విధంగా, 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వాలు సెక్షన్ 433%––ూ%ను ఓవర్ రూల్ చేస్తూ 14 సంవత్సరాలు జైలుశిక్ష గడవక మునుపే రెమిషన్ ఇవ్వవచ్చని చెప్పింది. అది కూడా సాకుగా తోడ్పడినట్టుంది. ఇప్పుడు ఈ రెమిషన్ గురించి సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అది లీగల్‌గా ఎంతవరకు నిలబడుతుందో చూడాలి. కానీ, ‘%ఘుతీవర్ శీట్ ష్ట్రవ త్ఘుతీవ ఎతీఱఎవం%’ అనదగ్గ నేరాలకు నిష్కృతి లేదు. బిల్కిస్ కేసును ఆ కోణంలో చూడకపోవడం మానవత్వం నిర్వచనానికి సవాలు. ఇంతటి తీవ్రమైన ఘటనలో రెమిషన్ ఇవ్వడం ద్వారా జరిగిన దారుణాన్ని సింప్లిఫై చేసి, ఓ సాధారణ దొంగతనమో, దాడి కిందనో క్లాసిఫై చేయడం కనిపిస్తుంది. క్రూరమైన దాడులను ‘ఓవర్ సింప్లిఫై’ చేసే ప్రయత్నం ఇది. ముఖ్యంగా, ముస్లిముల మీద జరిగే దాడులను సాధారణీకరించడమే. ఆర్టికల్ 161 ఉద్దేశ్యం గమనించాలి. ఒక సామూహిక క్షమాపణా సందర్భం, పెరుగుతున్న మానవ విలువలు, బాధితులకు తగిన న్యాయం జరిగిన నేపథ్యం వంటివి పరిగణనలోకి తీసుకుని రెమిషన్ ప్రసాదించాలనే కాని, జైళ్ళలో మగ్గుతున్న నేరస్థులలో వ్యక్తిగతంగానో పార్టీ పరంగానో నచ్చిన వారిని ఎంపిక చేసుకొని వదిలేయడం కాదు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి: బుధ వారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చు కొని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను రాష్ట్ర ప్ర జలు అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలి పారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విగ్నే శ్వరుని కృపతో విగ్నాలు అని తొలగిపోయి ప్రతి ఇం ట ఆనందాలు వెల్లువిరవాలని ఆకాంక్షించారు,అలాగే పర్యావరణ పరిరక్షణకు భక్తులు అందరూ ఎటువంటి రసాయనాలు వాడని మట్టి విగ్రహాలు ప్రతిష్ట చేసి పూ జించాలని,నిమజ్జనం సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి అనుచిత సంఘటనలు జ ర గకుండా చాలా అప్రమత్తంగా ఆ విగ్నేశ్వరుని నిమజ్జ నం జరపాలి సూచించారు.

## మట్టి వినాయకుడి ప్రతిమలు పంపిణీ



వీరులపాడు ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి: మం డల పరిధిలో జుజ్జూరు గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడి వద్ద జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యా ణ్ జన్మదిన వేడుకలలో భాగంగా వినాయక చవితి సం దర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు వినాయ కుని మట్టి బొమ్మలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



నరసాపురం, ఆగస్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కంచర్ల కాశీ విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద మంగళవారం మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనిత క్లబ్ రీజియనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కంచర్ల కాశీ విశ్వేశ్వరరావు, పుష్ప కుటుంబ సభ్యులు గత 9 సంవత్సరాలుగా హైందవ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి మరియు 16 పుణ్య నదుల జలాలతో వినాయక ప్రతిమలను స్వయంగా తయారుచేసి అందరికీ ఉచితంగా పంపిణీచేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఆత్మూరి నరసయ్య, వనితా క్లబ్ ట్రెజరర్ రంగినీడి భరణి, జాయింట్ సెక్రటరీ బండి స్వర్ణలత, కంబాల వెంకటలక్ష్మి , వెంకట రమణ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా. రాజేంద్రప్రసాద్, సెక్రటరీ బాబూరావు, ట్రెజరర్ రంగినీడి సుబ్బారావు, కోటిపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులు దాడులు జరిపినా.. ఆగని అక్రమ నిర్మాణాలు



నందిగామ ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి ఇటీవల కాలంలో పట్టణంలో హార్ట్ టాపిక్ గా మారిన టాపిక్ అక్రమ నిర్మాణాలు ఈ అక్రమ నిర్మా ణాలపై ఏసీబీ అధికారులు తనిఖీలు చేసి పట్టుమని పది రోజు లు కూడా అవ్వకుండానే అక్రమ నిర్మాణ దారులు తిరిగి వాళ్ల పని వాళ్లు చేసుకుని వెళ్తున్నార నిగాడిపర్తి శ్రీని వాసరావు ఆరోపించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూఅక్రమ నిర్మాణాలపై ,ఏసీబీ దాడులు జ రిగినా మారని బిల్డర్ల వైనం చర్యలు తీసు కోవాల్సిన మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధి కారులు ని మ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నార అని 12వ వార్డు వాసి గాడిపర్తి శ్రీనివాసరావు అధికారులను ప్రశ్నిం చా రు గత వారం రోజుల క్రితం గీత మందిర్ రోడ్ లో మా ర్స్ అపార్ట్మెంట్ ఎదురుగా అక్రమంగా ఆరో ఫ్లోర్ ని ర్మాణం జరుగుతుందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సెంట్రింగ్ ను తీయించి వేసి నిర్మాణం జరగ కుండా చూశారు కానీ వారు వారం తిర గకుండానే ఆ రో ఫ్లోర్ నిర్మాణ చేపడతాం ఎవరు ఆపగలరు అని ఆ రో ఫ్లోర్ నిర్మాణం చేపట్టి చూపించారుబిల్డర్లు అదేవి ధంగా నిన్న ఆదివారం చందాపురం రోడ్ లో పెట్రోల్ బంక్ వెనకవైపు ఆరో ఫ్లోర్ నిర్మాణం చేప ట్టారు కె వి ఆర్ కాలేజ్ వెనకవైపు 5 ఫ్లోర్ నిర్మాణం చే పట్టారుసి ఆర్ డి ఎ అధికారుల చర్యలు తీసుకోవాలని నోయి డాలో ఏవిధంగా అక్రమ నిర్మాణం చేపట్టిన ట్విన్ ట వర్ లు కూల్చివేశారు నందిగామలో అదేవి ధంగా అ క్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆయన అన్నా రు

# పల్నాడు జిల్లాలో వ్యవసాయ రంగం అగ్రగామిగా రైతులతో కలిసి సమన్వయంతో పనిచేయాలి

పల్నాడు జిల్లా, నరసరావుపేట. ఆగస్టు, 30 :(ప్రజాపాలన ప్రతినిధి ) : వ్యవసాయ రంగంలో అగ్రగామిగా పల్నాడు జిల్లాను నిలిపేందుకు రైతులతో కలిసి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కండేయ రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని స్పందనహాలు నందు జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా స్థాయి వ్యవసాయ సలహాలు చైర్మన్ సాయి మార్కండేయ రెడ్డి అధ్యక్షత వహించారు. తర్వాత జిల్లాలో వ్యవసాయ అనుబంధ శాఖలు పనితీరు, రైతులకు అందిస్తున్న సేవలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.జె బెన్ని వ్యవసాయ సలహాలు,సూచనలు చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ తో పాటు ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ, డ్రిప్ ఇరిగేషన్, బిందు సేద్యం, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, రైతు సాధికారిత, ప్రకృతి వ్యవ సాయం తదితర శాఖల జిల్లా అధికారులు జిల్లాలో ప్రభుత్వం రైతుల సంక్షేమ అభివృద్ధికి అమలు చేస్తున్న అందుబాటులోకి తీసుకొచ్చిన పథకాలను వివరిస్తూ, ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు కనుగుణంగా కొనసాగుతున్న సాగు విధానాన్ని అధికారులు వివరించారు. వ్యవసాయంలో మేలైన వంగడాలను అసరా గా చేసుకుని అధిక దిగుబడులు సాధిస్తున్నారని తెలిపారు. రసాయన ఎరువులు ఎక్కువగా వినియోగం జరుగుతున్న దృష్ట్యా రైతులకు వస్తున్న నష్టాలను అధిగమించేందుకు, బయో ఫెర్టిలైజర్ విధానం, ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రతి రైతు అనుసరించాలని తెలిపారు. రైతులు ఆరోగ్యకరమైన పంటలను పండించి మంచి దిగుబడిని సాధించాలని అధికారులు రైతులకు సూచించారు.

క్షేత్రస్థాయిలో రైతుల సంక్షేమం కోసం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, నిధులు, యంత్ర పరికరాలు, ప్రకృతికి అను గుణంగా పంటల సాగు, లాభదాయకమైన ఉద్యాన పంటలను సాగు చేసి అధిక లాభాలను పొందాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కండే రెడ్డి మాట్లా డుతూ గత వ్యవసాయ సలహా మండలి




సమావేశం లో తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు, చెయ్యాల్సిన వివరాలను రైతులకు ఉపయోగ పడేలా పని చేయాలని కోరారు. ఆధునిక వ్యవసాయ విధానాలను, ప్రకృతి, డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయ విధానాలను రైతులకు తెలియజేసి వారిలో మార్పులు తీసుకు రావాలని పిలుపనిచ్చారు. ప్రాధాన్యత కార్యక్రమంలో గ్రామ సచివాలయం (గ్రామ), మండల స్థాయిలో నూ, జిల్లా స్థాయి లో నిరంతర సమావేశాలను ఏర్పాటు చేసుకొని రైతుల్లో మార్పు తీసుకు రావాలని, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లా డ్రిప్ ఇరిగేషన్, తార్పాలిన్ పట్టాలు, రైతు భరోసా కేంద్రాలలో ప్రకృతి విధానం లో తయారు చేసిన విత్తనాలు, ఎరువులు, ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసి ని తప్పని సరిగా త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర రైతు సాధి కారిత సంఘం కో ఆర్డి నేటర్ కే.ప్రభాకర్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం తదితర శాఖల అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతశ్రేణిలో గుర్తింపు పొందిన ప్రిన్సిపాల్ పి.శంకరయ్య కృషి అభినందనీయం: డా. నేమకల్ రంగస్వామి



అనంతపురం కే యస్ యన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ పి.జి. కళాశాలను ఉన్నత శ్రేణి ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత ప్రిన్సిపాల్ పి. శంకరయ్య కే దక్కిందని ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా. నేమకల్ రంగస్వామి మరియు మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తి లు వారిని కళాశాలలో కలసి అభినందించారు. "ఇటీవల న్యాక్ వారు కళాశాల ను సందర్శించి, వివిధ విభాగలను పరిశీలించి, అన్నిటా చక్కని ప్రమాణాలతో తీర్చి దిద్దినందుకు కళాశాల 'ఏ ' గ్రేడ్ స్థాయి అందుకున్నది. అంతే గాకుండా, స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా,శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం వారిచే పి.శంకరయ్య ఉ త్తమ పురస్కారం అందుకున్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "రసస్వాదా" ప్రశంస పురస్కారా లందుకున్నారు."ఈ సందర్భంగా వీరు ప్రిన్సిపాల్ శంకరయ్యను వారు సాధించిన ప్రగతిని కొనియాడుతూ, కళాశాలను అత్యుత్తమ స్థాయిలో, ఆధునిక వసతులు, చక్కని ఉద్యాన మొక్కల పెంపకం, పరిసరాల పరిశు భ్రత, విద్యార్థినుల క్రమ శిక్షణ, ఉపాధ్యాయుల బోధనా తీరు, కార్పొరేట్ వారికే మించి ధీటుగా నిర్వహించడం అభినందనీయం అనీ అన్నారు. ఎంతో నిబద్దత, కళాశాలపట్ల బాధ్యత, వ్యక్తిగత శ్రద్ధ, అధ్యాపకులు, సిబ్బందితో స్నేహాభావంతోనే ఇది సాధ్యం అనీ రంగస్వామి, కృష్ణమూర్తి లు కొనియాడారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకరయ్య ధన్యవాదములు తెలుపుతూ, కళాశాల ఎంతో పవిత్ర మైనది, మంచి విద్యాబోధన చేస్తూ,ఇక్కడి విద్యార్థులను రేపటి జాతి నిర్మాతలుగా తీర్చి దిద్దుతూ, వారిని కన్నబిడ్డల్లా చూసుకునేది కళాశాల వారందరి విద్యుక్త ధర్మంగా, సమిష్టిగా భావిస్తేనే, యిది సాధ్యం అయ్యిందన్నారు. ఇందుకు సహకరించిన అధికారులు, కళాశాల వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మాతా, శిశు మరణాలపై కలెక్టర్ సమీక్ష




భీమవరం, ఆగస్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లాలో మాతా, శిశు మరణాల నివారణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాతృ,శిశు మరణాలు సంభవించడానికి గల కారణాలపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృ, శిశు మరణాలకు ఆస్కారం లేనివిధంగా వైద్య ఆరోగ్య, స్త్రీ, శిశుసంక్షేమ శాఖల సిబ్బంది పనిచేయాలన్నారు. వైద్యాధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో సేవలందించాలని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీల వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అవసరమైన పరీక్షలను నిర్వహిస్తూ సుఖ ప్రసవం అయ్యే విధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గర్భిణీల ఆరోగ్య దృష్ట్యా రక్తహీనత సమస్య లేకుండా అవసరమైన మందులను అందించాలన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు సంభవించిన మూడు మాతృ మరణాలు, నాలుగు శిశు మరణాలపై సంబంధిత వైద్య పరీక్షల నేదికలు, పోస్టుమార్టం రిపోర్టును క్షుణ్ణంగా తనిఖీ చేసి మరణాలు సంభవించడానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సమీక్షించారు. మరణాలు సంభవించడానికి గల కారణాలేమిటి, గర్భిణీలలో రక్తహీనత, పోషకాహారలోపం, ఇతర కారణాలు ఏమైనా ఉ న్నాయా అనేది విశ్లేషించారు దున్న గౌరీ (24) తణకు ఎహెచ్ పరిధిలో మే 4న ప్రసవించి, మే 27న చనిపోవడం జరిగింది. ఈమె మరణానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించేందుకు మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి ఆదేశిస్తూ నరసాపురం సబ్ కలెక్టరును విచారణ అధికారిగా నియమించడం జరిగింది. పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామానికి చెందిన పెంటపాటి నాగ భవాని(27) జూన్ 24న శిశువుతో సహా మరణించడం జరిగింది. ఆకివీడు మండలం, చిన్నకాపవరంకు చెందిన కమటం శ్రీవాణి(25) జూలై 6న ప్రసవించి, జూలై 8న మరణించడంపై కారణాలను కమిటీలో పూర్తిస్థాయిలో సమీక్షించడం జరిగింది. విచారణ అనంతరం పైరెండు మరణాలకు గల కారణాలను ప్రసవించిన నాటినుండి చనిపోయే వరకు పూర్తిస్థాయి రిపోర్టులను పరిశీలించి నివేదికలను అందజేయాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ బి.రవి, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ డా.భానునాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.దేవసుధా, డిసిహెచ్ఎస్ డా.ఎం వీరాస్వామి, ఐసిడిఎస్ పిడి సుజాత రాణి, వైద్యులు డాక్టర్ మాధవి, కళ్యాణి, బి.శ్రీనివాసరెడ్డి జి. పద్మ, ఐ.లక్ష్మి, స్రవంతి, సద్దాం హుస్సేన్, రవికుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వైసీపీ, జేవిఆర్ ఆధ్వర్యంలో గణేష్ మట్టి ప్రతిమల పంపిణీ



పొన్నూరు ఆగస్టు30( ప్రజా పాలన ప్రతినిధి) : వినాయక చవితి సందర్భంగా పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో నందు జి.వి.ఆర్ ఫార్మసీ, వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మంగళవారం రెండువేల వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు.గుంటూరు జిల్లా ఏ ఏ బి డైరెక్టర్ వైసిపి సీనియర్ నాయకులు బొద్దులూరి రంగారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బొద్దులూరి మాట్లాడుతూ జే వి ఆర్ ఫార్మసీ సంస్థ వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా వారి కుటుంబ సభ్యులు జవ్వాది పార్వతి,రాఘువ, జయ కుమార్ లను అభినందించారు పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో మట్టి ప్రతిమలను తప్పనిసరిగా వాడి గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు చేసి ఆయన ఆశీర్వాదాలు పొందాలని ప్రజలను కోరారు .మాజీ చైర్మన్ సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవస్థానం,మాజీ అధ్యక్షులు జిల్లా ఆర్యవైశ్య సంఘం బిపిఎల్ ప్రసాదరావు , ఆర్ఎస్ పి బోస్, వెనగంటి సుబ్బారావు,కొమ్మూరు భీమేశ్వరరావు, ప్రసాదం. శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎస్ ఉద్యోగుల "చలో విజయవాడ "పై ఉక్కుపాదం తీవ్రంగా ఖండించిన రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్



గోకవరం ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి :ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సి.పి.ఎస్ రద్దు చేస్తానని ఉద్యోగస్తులను నమ్మించారు. జగనన్న వస్తానే సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇస్తారని రాష్ట్రంలో ఉ ద్యోగస్తులు న్యాయం జరుగుతాదని వై.సీ.పీ ప్రభుత్వానికి అనుకూలంగా ఓట్లు వేశారు. వై.సీ.పీ విజయానికి కీలకపాత్ర పోషించారు . ఈ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు అయినా ఇంతవరకు వారికి న్యాయం జరగలేదు. వారిని మూడు సంవత్సరాల నుండి ఏడిపిస్తున్నాడు. ఒకటో తారీఖున మిలియన్ మార్చ్ ",చలో విజయవాడ" "సీ.ఎం ఇంటి ముట్టడి" పై ఈ ప్రభుత్వం ఉక్కు పాదం మోపి నిర్బంధించి ఉద్యోగస్తులను దేశద్రోహులుగా ,గంజాయి వ్యాపారస్తులుగా ,నేరస్తులుగా రాష్ట్రమంతా ఎక్కడకక్కడే టీచర్లను, ఉ ద్యోగ సంఘాల నాయకులను పోలీస్ స్టేషన్లకు పిలవడం బైండర్ కేసులు పెట్టడం . పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నా అక్కడికి కూడా పోలీసులు వెళ్లడం వారిని ఇబ్బంది పెట్టడం .తాసిల్దార్ కార్యాలయాలకు తీసుకుని వెళ్లడం . ఇంటి ఇంటికి వెళ్లి నోటీసులు ఇవ్వడం . హామీ పత్రాలు రాయించుకోవడం అనేక రకాలుగా ఈ ఉద్యోగస్తులను రకరకాలుగా భయభ్రాంతులకు గురిచేసి "ముట్టడి కట్టడితో", చలో విజయవాడ మీటింగ్ ను ఆపి వేయడాన్ని తీవ్రంగా ఖండించిన గునిపే భరత్. ఉద్యోగస్తులను ఈ ప్రభుత్వం నిర్బంధించుటవలన మీటింగ్ ఆగిపోవడం జరిగినది. ఏ ప్రభుత్వమైనా ఉద్యోగస్తులతో పెట్టుకుంటే" పట్టం కట్టిన చేతులతోనే పాతాళ లోకానికి నెట్టుతారనీ", ఉద్యోగస్తులకు సరైన సమయంలో టిడిపి కొండంత అండగా ఉంటాదని టిడిపి ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతాదని రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్ హామీ ఇచ్చారు.

## గల్ఫ్ ఏజెంట్ చేతిలో మోసపోయిన మహిళలను కేరళ జైలు నుండి విడిపించాలి: సిపిఎం పార్టీ డిమాండ్

అమలాపురం( ప్రజా పాలన) :ట్రావెల్ ఏజెంట్ మోసానికి కేరళ జైల్లో మగ్గుతున్న 30 మంది డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా



మహిళలను జైళ్ళ నుండి విడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా కేరళ జైల్లో మగ్గుతోన్నారని గల్ఫ్ దేశాలకు పంపిస్తామని లక్షల రూపాయల తీసుకుని నకిలీ వీసాలు ఇచ్చిన ఏజెంట్ రాంబాబు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.అమాయక మహిళలను గల్ఫ్ దేశాలకు పంపుతానంటూ చాలా గ్రామాలలో ఇటువంటి మోసాలు జరుగుతున్నాయని ప్రభుత్వం పోలీస్ యంత్రాంగ వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం కటినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.జైల్లో ఉన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని ఆశ్రయించారని బాధితులుల వివరాలు సేకరించి వారిని విడిపించేచర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రకటన విడుదల చేసిన వారిలో పార్టీ జిల్లా నాయకులు జి దుర్గా ప్రసాద్ పి వసంతకుమార్ పి రామచంద్రరావు కె కృష్ణవేణి టి నాగవరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## చెత్త సేకరించే వాహన డ్రైవర్ల ఆందోళన..

ఏలూరు : నగరంలో చెత్త సేకరించే వాహనాలు నడిపే డ్రైవర్లు ధర్నాకు దిగారు. జీతాలు సరిగా చెల్లించడంలేదంటూ ఆందోళన చేపట్టారు. సమస్యల పరిష్కారం కోసం చెత్త సేకరించే వాహనాలను నిలిపివేశారు. ఏలూరు పంపుల చెరువు దగ్గర నిరసనకు దిగారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం తమకు జీతాలు చెల్లించడం లేదని డ్రైవర్లు వాపోయారు. తమకు జీతాలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, తమకు చాలీ చాలని జీతాలతో బతకలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణానికి స్థల సమస్యలు వారంలోగా పరిష్కరించాలి: కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ : 30 ఆగస్టు ప్రజాపాలన :జిల్లాలో ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, ఆర్ బికే, హెల్త్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ,బల్ మిల్క్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ లక్ష్యమని, అందువల్ల వీటినిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు.వీటి నిర్మాణాలకు స్థల సమస్యలు వారంలోగా పరిష్కరించి నిర్మాణాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ తహసిల్దార్లు, పంచాయితీరాజ్, హౌసింగ్ , విద్యుత్,ఆర్ డబ్ల్యాఎన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలనిర్మాణాల స్థల సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. జిల్లాలో నిర్మాణాలు ప్రారంభం కాని ఆర్ బికేలు, గ్రామ సచివాలయాలు, హెల్త్ సెంటర్లకు సంబంధించి స్థలాల కేటాయింపు సమస్యలు వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. స్థల సమస్యలు వల్ల ప్రారంభం కానివిజిల్లాలోనే ఉన్నాయని, మిగతా జిల్లాలో ఈ సమస్య లేదని అన్నారు. గ్రామ/సచివాలయాలు, ఆర్బికేలు 2020లో నిర్మాణాలు ప్రారంభించారని ఇంకా స్థలాల సమస్యలు కోర్టు కేసులు అంటూసాకులు చెప్పడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చ్చే వారానికి ప్రభుత్వ ప్రాధాన్యతభవనాల నిర్మాణం ప్రారంభించుటకు స్థల సమస్యలు ఉన్నాయని చెప్పకూడదని, అన్నిపరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు.జిల్లాలో నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు పథకం క్రింద అర్హులందరికి ఇళ్ల స్థల పట్టాలుపంపిణీ గావించడం జరిగిందన్నారు. సుమారు 4 వేలు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ పెండింగ్ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల వారీ కలెక్టర్ సమీక్షించారు.అర్హులైన లబ్ధిదారులు ఉండి, భూమి గుర్తించి, లే అవుట్ వేసి పట్టాలు పంపిణీ ఎందుకు పెండింగ్ఉందని కలెక్టర్ ప్రశ్నించారు. మరణించిన లబ్ధిదారుల పేర్లు ఆన్లైన్లో తొలగించాలన్నారు.కోర్టు కేసులు ఉన్న చోట్ల కోర్టు ఉత్తర్వులు క్షుణ్ణంగా పరిశీలించాలని, స్టే విధించినవి మినహామిగతా చోట్ల భూసేకరణ జరిపి పట్టాలు పంపిణీ చేయవచ్చాన్నారు. లబ్దిదారులు ఇకేవైసిపురోగతి కలెక్టర్ సమిక్షీ స్తూ ఇంకా 12 వేలు పెండింగ్ ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేస్తూ మరణించిన కేసులు తప్ప మిగతావన్ని నూరుశాతం ఇకేవైసి పూర్తి చేయలన్నారు. మండలాల వారీ లే అవుట్లు, గృహనిర్మాణాలు ప్రారంభించిన లే అవుట్లలో మౌలిక వసతులుఅభివృద్ధి పనులు కలెక్టర్ సమీక్షించారు.ప్రతి మండలానికి 6 చొప్పున ప్రభుత్వం 150 డిజిటల్ లైబ్రరీలు మంజూరుచేసిందని, వీటి నిర్మాణానికి కనీసం 4 సెంట్ల స్థలం గుర్తించి కేటాయించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. ఈ ప్రక్రియ వారం లోగా పూర్తి కావాలన్నారు. స్థలం ఇవ్వడమేకాదు మెరక చేయించాలని తహసిల్దార్లకు సూచించారు. బిల్లుల చెల్లింపులు ఆలస్యం కారణంగా నిలిచిన బందరు ఆర్ డివో కార్యాలయం మరియు బందరు తహసిల్దారు కార్యాలయ నూతనభవనాల నిర్మాణ సమస్యలు పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నడుపూరు, కోసూరు తదితర ప్రాంతాల్లో మంజూరైన సబ్ స్టేషన్లు నిర్మాణానికి స్థలాల కేటాయింపు సమస్య పరిష్కరించాలని సంబంధిత తహసిల్దార్లు ఆర్డివోలను ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో మంజూరైన 106 మల్టీ పర్పస్ ఫెసిలిటి సెంటర్ (గోడౌన్స్)నిర్మాణానికి స్థలాల గుర్తింపు, లీజ్ ఎగ్రిమెంట్లు పూర్తి అయ్యాయని, 2వ దశలో మంజూరైన47 మల్టీ పర్పస్ ఫెసిలిటి సెంటర్ (గోడౌన్స్) నిర్మాణానికి గాను 40 చోట్ల స్థలాల గుర్తించినట్లుతెలిపారు. ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు 580 మంజూరు కాగా 517 చోట్ల స్థలాలుగుర్తించినట్లు, 284 లీజ్ ఎగ్రిమెంట్లకు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు.ఓటర్ల జాబితా ఆధార్ తో అనుసందానం 17.05 శాతం పూర్తి అయిందని, ఈ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల, డిఆర్వోఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి కె. రామచంద్రన్, ముడా విసి బి. నారాయణ రెడ్డి, డిఎస్వో పార్వతి,పంచాయితీ రాజ్ డిఇ లక్ష్మినారాయణ, విద్యుత్ శాఖాధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలిప్పించాలి

**గోకవరం రైతు కూలి సంఘం ప్రదర్శన ధర్నా**




గోకవరం ఆగస్టు 30. ప్రజా పాలన ప్రతినిధి :మండలంలోని గంగంపాలెం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సీలింగ్ భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు తక్షణమే పట్టాలు ఇప్పించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదుగా అఖిల భారత రైతు కూలీ సంఘం సభ్యులు నినాదాలు చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎమ్. దుర్గాప్రసాద్ జిల్లా కార్యదర్శి వెంకట నాయుడు, రైతు కూలీసంఘం న్యాయ సలహాదారుడు శ్రీమన్నారాయణ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గంగంపాలెం గ్రామంలో గత 1991 సంవత్సరంలో 16 ఎకరాల భూమిని సీలింగ్ భూమిగా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ఆ గ్రామంలో పొలములేని నిరుపేద రైతులు ఆ సీలింగ్ భూమిని సాగు చేసుకుంటున్నారు అన్నారు. అయితే ప్రభుత్వం 2000 సంవత్సరంలో సంబంధిత సీలింగ్ భూమిని ఆ భూమి సాగు చేసుకుంటున్నా నిరుపేద రైతులకు38 దళితులు , ఆదివాసీ కుటుంబాలకు చెందినరైతు కుటుంబాలకు ఆ భూమి పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే రైతులు ఆనందంగా ఆ భూమిని సాగు చేస్తుండగా కొంతమంది భూస్వాములు వచ్చి దౌర్జన్యంగా ఆ భూమిని స్వాధీనంలో తీసుకున్నారు. ఆనాటి తాసిల్దార్ పోసి బాబు, వీఆర్వో చెల్లాయమ్మ సంబంధిత భూమి రికార్డులను మార్చి వేయడం జరిగింది అని కావున వారి ఇరువురును తక్షణమే అరెస్ట్ చేయాలని వారు కోరారు. తాసిల్దార్ పోసుబాబు సంబంధిత భూమిని తమ ఆధీనంలో తీసుకున్నారన్నారు. ఈ సీలింగ్ భూమి విషయంపై ఆందోళన చేపట్టిన దళితులు ఆదివాసీ రైతు కుటుంబాలపై వివిధ కేసులు బనాయించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి సంబంధిత సీలింగ్ భూమి విషయంపై తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ గ్రామానికి చెందిన దళితులు ఆదివాసి కుటుంబాలు న్యాయపోరాటం జరుపుతున్నారు. సంబంధిత భూమి విషయంపై బాధితులు చేస్తున్న ఆందోళనకు రైతు కూలీ సంఘం తమ మద్దతు ప్రకటిస్తూ ఆందోళన చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సమస్య పరిష్కారం కాకపోతే తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు.

## నూతన తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఆగస్టు30 ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు మండలం గాయం వారి పాలెం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాడు-నేడు ద్వారా ఫేజ్ -1 క్రింద 11 లక్షల రూపాయల తొ నిర్మించిన నూతన అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య ప్రారంభించారు. తదుపరి స్కూల్ పిల్లలతో తరగతి గదిలో కూర్చొని సరదాగా ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ గ్రామస్థాయిలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నారని రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పటిష్టపరిచేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ మెంబర్స్ మరియు గ్రామ సర్పంచ్ డొక్కు మణి రాజు, దండమూడి సర్పంచ్ భవనం వంశి రెడ్డి, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## దండమూడిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



పొన్నూరు ఆగస్టు30 ప్రజా పాలన ప్రతినిధి :పొన్నూరు మండలం దండమూడి సచివాలయం పరిధిలోగల రెండవ రోజు గాయంవారిపాలెం గ్రామం లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గ్రామ సర్పంచ్ డొక్కు మణి రాజు తో కలిసగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రతి ఇంటి తలుపు తట్టి ఈ మూడు సంవత్సరాల కాలంలో నవరత్నాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా జగనన్న సంక్షేమ పాలన ను ప్రతి గడపగడపకు తెలియజేశారు. ప్రతి కుటుంబం ఎంత మేరకు లబ్ధి పొందినదో బుక్ లెట్ ద్వారా తెలియజేస్తూ వార్డు ప్రజల తో మమేకమై వారి ఆశీస్సులు తీసుకుంటూ ముందుకు సాగటం జరిగింది. చివరి గా కార్యక్రమం అనంతరం రూరల్ గ్రామ ముఖ్య పార్టీ నాయకులు సర్పంచ్ లతో కలిసి గ్రామ ప్రజలందరి సమక్షంలో గ్రామసభ వేదికగా ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో తమ దృష్టికి వచ్చిన గ్రామ సమస్యలను సభా వేదికగా తెలుపుతూ వాటిని పరిష్కార మార్గం గా గ్రామంలోని పలు వార్డుల్లో డ్రైనేజీ ( సైడ్ కాలువలు)సమస్యను, గ్రామ ముఖ్య ప్రధాన రహదారి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే కిలారి హామీ ఇచ్చారు. కరెంట్ పోల్స్, వీధిలైట్లు, హౌసింగ్ లోన్స్ త్వరితగతంగా పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ,గ్రామ కార్యాలయ సిబ్బంది , గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పొన్నూరు రూరల్ ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: ఆగష్టు. 30శ్రీ సాయి తేజ కన్స్ట్రక్షన్ డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణీ కార్యక్రమం పట్టణంలోని గడియారం స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల టౌన్ సిఐ కృష్ణయ్య విచ్చేసి ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



భీమవరం, ఆగష్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి) :వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్న విగ్నేశ్వర మట్టి విగ్రహాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వినాయకుడి మట్టి విగ్రహాలను పూజకు ఉపయోగించాలని పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. వెంకట రాజు సహకారంతో సోమవారం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, హౌసింగ్ బోర్డు కాలనీలో సుమారు 1,500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఇంటింటికి స్వీట్స్, కరపత్రాల పంపిణీ....



గోకవరం ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర ఆదేశాలతో పార్టీ మండల అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో రంప ఎర్రంపాలెం గ్రామంలో జన సైనికులు ఇంటింటికి వెళ్లి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ప్రజా సమస్యలపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సాధించిన విజయాలు మరియు ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా కరపత్రానికి ఒకవైపు ముద్రించారు. అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో పాఠం శెట్టి సూర్యచంద్ర ప్రజా సమస్యలపై పోరాడి సాధించిన విజయాలు, ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు, లక్ష మొక్కలు పంపిణీ, జనం కోసం జనసేన వంటి కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటూ కరపత్రానికి మరొకవైపు ముద్రించి ఇంటింటికి స్వీట్స్ తో పాటు పంపిణీ చేస్తూ, అవినీతి రహిత పరిపాలన అందిస్తానంటూ ముందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రజలందరి ఆశీస్సులు కావాలని కోరుతూ ప్రజలతో మమేకమై తో వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉంగరాల మణిరత్నం మాట్లాడుతూ ఈ వేళ ఇంటింటికి వెళ్లి తెలుసుకున్న సమస్యలను నియోజకవర్గ ఇన్చార్జి పాఠంశెట్టి సూర్య చంద్ర ద్వారా జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ కు తెలియపరచి తద్వారా అధినేత దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన ధ్యేయమని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి అధినేత కృషి చేరుస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 2 అధినేత జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలోని ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మణిరత్నం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి సుబ్బారావు అరేశపు విజకాంత్,ఎంపీటీసీ చెన్నంసెట్టి చెక్రారావు, గ్రామ అధ్యక్షులు శీలం కృష్ణ అర్జునుడు గంటా శ్రీను,సురపురెడ్డి రామకృష్ణ, కోలా హరిబాబు పడాల వీరబాబు మద్దింశెట్టి వీరబాబు సత్యవరపు రాజు నావనాసి రాజా నామాలు ప్రసాదు జగ్గంపూడి సంతోష్, లంక పవన్ పట్టణాల కరుణ ఉంగరాల దుర్గాప్రసాద్, నరేంద్ర, నాని తదితరులు .

## మట్టి గణపతిని పూజిద్దాం .. పర్యావరణాన్ని కాపాడుకుందాం



పొన్నూరు ఆగస్టు30 ప్రజా పాలన ప్రతినిధి వినాయక చవితిని పురస్కరించుకుని మన పోన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పరపాలెం సెంటర్, అంబేద్కర్ సెంటర్లో, రహదారి బంగ్లా ప్రాంతంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొన్నూరు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ తిరుమల శెట్టి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు వినాయకుడి విగ్రహాలు మట్టి ప్రతిమలతో చేసిన ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన సూచించారు. మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తిరుమల శెట్టి ఉమాశంకర్ , తిరుమల శెట్టి సీతారామయ్య, గుడివాడ పవన్, రాజనాల యశ్వంత్ తేజ, పెరవలి నరేంద్ర, పసుపులేటి సాయి కిరణ్ ,గోపి, నూర్ భాషా అల్లా బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

**మాజీ ఎం ఎల్ సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్**



బాపట్ల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ఆగష్టు. 30: ఆధ్వర్యంలో ఈరోజు బాపట్ల రథం బజారు సెంటర్ లో 5000 మట్టి విగ్రహాలను శ్రేణులు పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి వక్కరూ మట్టి గణేశ విగ్రహాలను పూజించి ఆ గణేశుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నం యువసేన కార్యకర్తలు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, సాంస్కృతిక విభాగ జిల్లా కన్వీనర్ కొత్రా వెంకట రామకృష్ణ,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్పూరపు అమర్నాథ్, గురుస్వామి కోటికం సుబ్బారావు, రాఘవేంద్ర రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్థలదాతకు ఘనసత్కారం



పొన్నూరు ఆగస్టు30 ప్రజా పాలన ప్రతినిధి:రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు భవన నిర్మాణానికి రొటేరియన్ కొసరాజు సత్యనారాయణను రోటరీ క్లబ్ సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. గతంలో పొన్నూరు రోటరీ క్లబ్ కు ఉన్న భవనం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవడంతో సేవా కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఇది గమనించిన సత్యనారాయణ తన ఆస్తి లోని 10 సెంట్ల స్థలాన్ని రోటరీ క్లబ్ పొన్నూరు భవన నిర్మాణానికి ఉచితంగా ఇచ్చేందుకు ముందుకొచ్చారు. అసలే కొద్దిపాటి సహాయం చేయడమే అంతంతమాత్రంగా ఉన్న ప్రస్తుత రోజుల్లో కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని అందజేయటం ద్వారా ఎందరికో ఆదర్శంగా నిలిచారు సత్యనారాయణ. రోటరీ క్లబ్ సభ్యులు అందరూ కలిసి పూలమాలలు శాలువాలతో కొసరాజు సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఇటువంటి దాతలు ఉండటం వల్లే ప్రస్తుతం సమాజం సుభిక్షంగా ఉన్నదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామారావు, సెక్రటరీ శ్రీనివాసరావు ,పాములపాటి రవీంద్ర నాథ్, కే రామకృష్ణ, జి ఎం ఎస్ గుప్తా, తోట భాను, ఎం. బాలకృష్ణ, వీరయ్య, ఎస్. రమేష్, గోపాలం సుబ్బారావు, ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు.

# టీవీ5 డిబెట్ లో కాదు.. ప్రజా క్షేత్రం తేల్చుకుందా రండి

## టీడీపీ నేతలకు నరసరావుపేట వైసీపీ నేతల బహిరంగ సవాల్



పల్నాడు జిల్లా. నరసరావుపేట ఆగస్టు 30.(ప్రజాపాలన ప్రతినిధి ): మూడేళ్ల వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదు అని నరసరావుపేట టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు నరసరావుపేట వైసీపీ నాయకులు. గత కొన్ని రోజులుగా గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని టార్గెట్ చేస్తూ.. విమర్శలు చేస్తున్న టిడిపి పై గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్వచ్ఛ్ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ సుజాతా పాల్ , వైసీపీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా , రొంపిచర్ల మండల కన్వీనర్ పచ్చవ రవీంద్ర బాబు , నియోజకవర్గ యువజన విభాగ అధ్యకులు ఎన్ కే ఆంజనేయులు , 33వ వార్డు ఇన్చార్జ్ రాంబాబు , ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వేముల శివ , ఆరేపల్లి ఎంపీటీసీ వెంకటేష్ ఘాటుగా విమర్శించారు. స్వచ్ఛ్ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ సుజాతా పాల్ మాట్లాడుతూ.. నల్లపాటి రాము ఆపదలో ఉన్న ప్రతిసారి అండగా నిలబడిన డాక్టర్ గోపిరెడ్డి పై ఇవాళ ఆయన విమర్శలు చేయడం రాము మతిలేని తత్వానికి నిదర్శనం అన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్ల ఎగిరెగిరి పడవద్దని సూచించారు. కేబుల్ టీవీ వ్యవహారంలో కానీ, అపార్ట్ మెంట్ వ్యవహారంలో కానీ టీడీపీ వాళ్ల దాడులకు పాల్పడితే కాపాడింది ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ని గుర్తు చేశారు. చిపురుపుల్ల దళాన్ని వెంటేసుకోని తిరుగుతూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఆడవాళ్లు చిపురుకట్లతో కొడతారని హెచ్చరించారు.వైసీపీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా మాట్లాడుతూ.. గడప గడపకు ఎమ్మెల్యే వెళ్లినప్పుడు ఎవరైన ప్రశ్నిస్తే వారిని పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని నల్లపాటి రాము అనడం హాస్యస్పదం అన్నారు. ఇన్ని రోజుల గడప గడప ప్రయాణంలో ఏ ఒక్కరిని ఐనా పోలీసులు ఇబ్బంది పెట్టారా అని ప్రశ్నించారు. నరసరావుపేటలో జరిగిన అభివృద్ధిపై రాముకి మాట్లాడే అర్హత లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో వార్డులకు వెళితే గుంతలు పడిన రోడ్లు, చెత్తా చెదారాలు కనిపించేవని.. ఇవాళ ప్రతి వార్డులో సీసీరోడ్లు, కాలువలతో పాటు పచ్చదనం ప్రతిభింబిస్తుందన్నారు. అసత్యాలు మాట్లాడటం మాని విలువ కాపాడుకోవాలని సూచించారు. రొంపిచర్ల మండల కన్వీనర్ పచ్చవ రవీంద్ర బాబు మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో నరసరావుపేటలో అవినీతి తాండవం చేసిందన్నారు. ఇవాళ పట్టణంలో ఎంతో మంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని వారిలో ఎవరిని ఐనా ఎమ్మెల్యే ఇబ్బంది పెట్టారా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన బార్ షాపుల టెండర్ల విషయంలో కూడా ఎవరెవరు టెండర్లు దక్కించుకున్నారో అందరికి తెలుసన్నారు. టీడీపీ వాళ్లని ఇబ్బంది పెట్టే ఉద్దేశమే ఉంటే ఇవాళ నరసరావుపేటలో రాజకీయం ఇలా ఉండేది కాదన్నారు. ఎవరి హయంలో ప్రజలకు ఎక్కువ మేలు జరిగిందో టీవీ5 లో కాదు, సాక్షి టీవీలో కాదు ప్రజాక్షేత్రంలో తెల్చుకుందామని సవాల్ విసిరారు. నియోజకవర్గ యువజన విభాగ అధ్యకులు ఎన్ కే ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ , వైఎస్ఆర్ పేరు చెబితే టక్కున నాలుగైదు పథకాలు గుర్తుకు వస్తాయని.. అదే చంద్రబాబు, కోడెల శివప్రసాద్ పేరు చెబితే అవినీతి, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులే గుర్తుకు వస్తాయని అన్నారు. ఇవాల అభివృద్ధి లేదనే నల్లపాటి రాము నాడు నేడు ద్వారా రూపురేఖలు మార్చుకున్న స్కూల్స్, హస్పటల్స్ చూడాలని అన్నారు. కళ్లుమూసుకుని ఇష్టమొచ్చింది మాట్లడటం సబబు కాదన్నారు. చేసే ఆరోపణలు అర్ధవంతంగా ఉండాలన్నారు. 33వ వార్డు ఇన్చార్జ్ రాంబాబు మాట్లాడుతూ.. 200 పడకల ఆస్పత్రిని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేశారు అనడం అర్ధరహితం అన్నారు. ఆ హస్పటల్ ను కోడెల శివప్రసాద్ ఎప్పైనా ప్రారంభించారా? అని ప్రశ్నించారు. అర కొర నిధులతో మొండి గోడలు కట్టి వదిలేసిన హస్పటల్ ను.. 3 కోట్ల రూపాయల నిధులతో త్వరితగతిన పూర్తి చేసి.. ఎందరో కోవిడ్ బాధితులకు చికిత్స చేసేందుకు దోహద పడేలా చేసిన ఘనత గోపిరెడ్డి దన్నారు. చిపురుపుల్ల దళాన్ని వెనకేసుకుని ఇష్టవొచ్చినట్లు మాట్లాడితే ప్రతిస్పందన మరోరకంగా ఉంటుందన్నారు. బీసీ నాయకులు వేముల శివ మాట్లాడుతూ.. నరసరావుపేట పట్టణానికి ఇవాళ నాలుగు వైపుల నుంచి వస్తే పచ్చదనం కనిపిస్తుందని.. ఆహ్లాదకరమైన వాతవరణాన్ని సృష్టించి పట్టణాన్ని సుందర వనంగా తీర్చిదిద్దిన ఘనత డాక్టర్ గోపిరెడ్డి దన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చెట్టుపై, పుట్టపై కూడా ట్యాక్సులు వేసిన విషయం నల్లపాటి రాముకి గుర్తులేదా అన్నారు. ఆరేపల్లి ఎంపీటీసీ వెంకటేష్ మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో వైసీపీలో ఉన్న మనం ఎంత ఇబ్బందిపడ్డామో నల్లపాటి రాము కి బాగా తెలుసన్నారు. అత్యంత సన్నిహితంగా మెలిగిన మనకి ఏ నాయకుడు ఎలాంటి వారో తెలుసన్నారు. అత్యంత ఘోరంగా అవమానించిన టీడీపీలో చేరి కష్ట కాలంలో అండగా నిలిచిన గోపిరెడ్డి ని విమర్శించడం నైతికం కాదన్నారు. నిన్న అరవింద బాబు తమ గ్రామానికి బాదుడే బాదుడు కార్యక్రమానికి వచ్చారని.. తమ ఇంటికి వచ్చి ఓటు అడిగితే నమస్కరించి గౌరవ ప్రదంగా వ్యవహరించామన్నారు. అదే ఘర్షణ వాతావరణం కోరుకుంటే నిన్న గ్రామంలో పరిస్థితి ఎలా ఉండేదో టీడీపీ వాళ్ల ఊహకే వదిలేస్తున్నామన్నారు. వైసీపీకి అనుకూలంగా ఉన్న గ్రామాల్లో ఇవాళ బాదుడే బాదుడు చేపట్టి ఘర్షణలు పెట్టుకోవడానికి టీడీపీ ప్రయత్నిస్తుందని.. ఇలాంటి ఆలోచనలు మానుకోవాలని సూచించారు.

## పెటి పర్రులో ఉచిత వైద్య శిబిరం



పొన్నూరు ఆగస్టు30 ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు మండలం పచ్చల తాడిపర్రు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో నాట్కోట్రస్టు కో-ఆర్డినేటర్ రమణారెడ్డి, మన్నవ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ఝాన్సీరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలాదేవి, సి.హెచ్.ఒ. అనిత, యం. పి. హెచ్. ఈ .ఒ. రామయ్య, ఏ.యన్. యం. పద్మశైలూష, ఆశావర్కర్లు, ట్రస్టు వాలం టీర్లు పాల్గొన్నారు. పాఠశాలలో చదువుచున్న విద్యార్థులను వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకొని పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

## రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ మరియు డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఐఏఎస్ ని కలిసిన వినుకొండ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు



వినుకొండ ఆగష్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ మరియు డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఐఏఎస్ ని మంగళగిరిలోనివారి చాంబర్లో వినుకొండ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు అధికారుల బాధితుల పోరాట సంఘం సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వినుకొండ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు పై అనేక అవినీతి అక్రమాలు పక్షపాతములపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా డి ఎం ఏ కి వినుకొండ మున్సిపల్ కమిషనర్ అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఎవరైనా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టడం కిరాయి రౌడీలతో హత్యయత్నం చేయించడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య అలాగే ఎన్ఎస్పి కాలనీలోని క్వార్టర్స్ ను తొలగించే విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కూల్చివేసి ఆ మెటీరియల్ ను సుమారు నాలుగు కోట్లకు అమ్ముకున్నాడని ఈ రకంగా ప్రభుత్వం ఆదాయానికి గండి కొట్టాడని వివరించారు అలాగే పట్నంలోని సురేష్ మహల్ రోడ్డు లోని పేదల నివాస గృహాలను హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ వారికి ప్రత్యామ్నాయం చూపించకుండా అన్యాయంగా కూల్చివేశాడని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు రాజవరపు ముని వెంకటేశ్వర్లు చెబుతూ జూనియర్ కాలేజీ వాటర్ ట్యాంకు దగ్గర 32 షాపులను కూల్చివేశాడని దీనిలో నాది ఒక షాపు ఉందని ఇప్పుడు ఒక్కొక్క షాపుకు ఏడు లక్షలు డిమాండ్ చేస్తున్నాడని చెప్పాడు. ఈ కమిషనర్ సుమారు నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడికి వచ్చి ఎంతోమంది నీ ఇబ్బంది పెడుతున్నాను అని చెప్పగా డిఎంఏ గారు స్పందించి కమిషనర్ నాలుగు సంవత్సరాలు నుంచి పని చేస్తున్నాడా అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు. దీనిపై స్పందించిన డిఎంఏ తక్షణమే స్పెషల్ ఆఫీసర్ ను వేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులైన బాధిత సంఘ నాయకులు అధ్యక్షులు సురభివెంకటేశ్వర్లు సభ్యులు కొత్తపల్లి హనుమంత రెడ్డి రాజవరపు ముని వెంకటేశ్వర్లు ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## శంకర కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం



కంచికచర్ల ఆగస్టు 30.ప్రజాపాలనప్రతినిధిపరిటాల నక్లంపేట గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మం గళవారం చింతల రామారావుస్వగృహ ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి వారిచే పెద్ద ఎత్తున ఉచిత కం టిమెగా వైద్య క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ఉచిత కంటివైద్య మెగా క్యాంప్ నందు 320 మం దికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా 140 మందికి ఉ చితంగా చిన్న కాకానిలోనున్న శంకర్ కంటి ఆసుపత్రి కి కంటి ఆపరేషన్లకు సిఫార్సు చేయడం జరిగినది60 మంది ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మిగ తా వారికి కళ్ళు రోగులను పరీక్షించడమే కాక శంకర్ కంటి ఆసుపత్రి నిర్వాహక వైద్యులు రోగులకు కావా ల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరి గినది. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులతో పాటు పరిటాల నక్కలంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కో గంటి బాబు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మాగంటి బాబు మాజీ సర్పంచ్ తంగిరాల పద్మావతి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాగంటి చిన్న పుల్లారావు సుబ్బారావు యాకూబ్ తదితర దేశం కార్యకర్తల నా యకులు ఈ ఉచిత కంటిమెగా క్యాంపు నందు పాల్గొ న్నారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నిధులు పక్కదారి పట్టిస్తే ఊరుకోం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని రాజ్యాంగపరంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రావాల్సిన నిధులు పక్కదారి పట్టిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దళితులకు అన్యాయం చేస్తున్నారని మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అంజుమన్ షాదీఖానా నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలకు కేటాయించవలచిన రూ 62 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ ల పేరిట నిధులను వారికి కేటాయిస్తూ సక్రమంగా రావాల్సిన ఎస్సీ, ఎస్టీల నిధులను గత మూడేళ్లుగా వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అందించడం లేదని దీన్ని సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీల నిధులను ఇతర పథకాలకు ఉపయోగించుకుంటూ ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన విద్య, వైద్యం దూరం చేస్తున్నారని, అమ్మ ఒడి పేరిట ఒక్కరికి మాత్రమే విద్య అందించే ఇంట్లో ఉన్న మిగతా వారికి ఏ విధంగా విద్య అందుతుందని ఆయన నిలదీశారు. ఇప్పటికీ 8 వేల గ్రామాలలో హై స్కూల్లో విద్య అందుబాటులోకి రాలేదని దీంతో దళితులు విద్యకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ ఒడి పేరిట దళితులకు ఇచ్చే డబ్బులు అందరితోపాటు చేస్తున్నదే కానీ దళితులకు ప్రత్యేకంగా ఇస్తున్నది ఏమీ లేదని ఆయన నిలదీశారు. దళితులకు చెందాల్సిన సబ్ ప్లాన్ నిధులను వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 170 స్కీములు వాటిని డైవర్ట్ చేస్తున్నారని ఇది దళితులకు చేస్తున్న అన్యాయం కాదా!. అని ఆయన ప్రశ్నించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి వారికి అన్యాయం చేస్తున్నారని ఇదే తంతు కొనసాగితే రానున్న 2024 ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డిప్రభుత్వాన్ని ఇంటికి పంపుతారని హెచ్చరించారు. దళిత సంఘాలను ఐక్యం చేసి డిసెంబర్లో అసెంబ్లీ సెషల్ సమయంలో ఉద్యమాన్ని చేపడతామని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మాల మహాసభ నాయకులు ఇండ్ల వందనం, అఖిల్ దాస్ జోసఫ్ ,గురవయ్య, జి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గృహాలకు విముక్తి కల్పించండి :ముస్లిం కుటుంబాలు వినతి



పొన్నూరు ఆగస్టు30 ప్రజా పాలన ప్రతినిధి :పొన్నూరు పట్టణం ఇటికంపాడు రోడ్డులోని నూర్ మజీద్ సర్వే నంబర్ 425/1 నంబరు లో ఉన్నది. వక్ఫ్ బోర్డు సర్వే నిర్వహించిన సమయంలో నూరు మజీద్ సర్వే నంబరు 425/1 పొరపాటున నమోదు చేసినారు. 425/1 సర్వే లో నంబర్ 3.5 ఎకరములు భూమి ముడిబడి ఉన్నది . ఆ సర్వే నంబరు కి 56 కుటుంబములు తమ నివాసములు ఏర్పరచుకుని ప్రస్తుతం జీవిస్తున్నారు. 425/1 సర్వేనంబరు వక్ఫ్ బోర్డ్ రికార్డులో ఉన్న కారణంగా తమ గృహనిర్మాణముల కు క్రయ, విక్రయాలకు బ్యాంకు, రిజిస్టర్ ఆఫీస్ నుండి నివాసులు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.ఈ విషయంపై విజయవాడ వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ముక్తయర్ భాష కి మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఇన్స్పెక్టర్ రెండు రోజుల్లో పొన్నూరు వచ్చిసర్వే నంబర్లు పరిశీలించి రికార్డులను పై అధికారులకు అందజేస్తానని హామీ ఇచ్చినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. ఆయనను కలిసిన వారు లో పొన్నూరు అంజుమన్- ఏ- ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ (మాము), నూర్ మసీద్ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు ఉన్నారు.

## విఘ్నాలు తొలగాలి.. విజయాలు రావాలి

### నగర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు - ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా విజయవాడ నగర ప్రజలందరికీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఏ కార్యం చేయాలన్న తొలి పూజ, ఆరాధన విఘ్నేశ్వరునికే చేస్తామని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఆ గణనాథుని చల్లని దీవెనలతో ప్రజలందరికీ మంచి జరగాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఎటువంటి విఘ్నాలు కలగకుండా విజయం వైపు నడిపించాలని విఘ్నాధిపతిని వేడుకున్నట్లు వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ తొలగిపోవాలని అభిలషించారు. మహా గణాధిపతి ఆశీస్సులు ఈ ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇదేవిధంగా ఉండాలని స్వామి వారి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకునే దిశగా మట్టితో చేసిన సహజమైన ప్రతిమలతో పూజలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి




పల్నాడు జిల్లా. నరసరావుపేట ఆగస్టు 30.(ప్రజాపాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రిలో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ లకు అవసరమైన ఎక్యుప్ మెంట్ ను అందించేలా టెండర్లు పిలవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీమతి విడుదల రజిని కోరారు. శనివారం ఉదయం గుంటూరులోని జింఖానా ఆడిటోరియంలో గుంటూరు, పల్నాడు, నెల్లూరు, ప్రకాశం, ఎన్టీఆర్ మరియు కృష్ణా జిల్లాలకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావిస్తూ స్పెషలిస్ట్ డాక్టర్ లు లేని ఆరోగ్య కేంద్రాలలో పేషెంట్లు లోడ్ తగ్గించడానికి ఎంబిబిఎస్ డాక్టర్లను నియమించేలా చూడాలన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలు లో ఉన్న ఇన్ పేషెంట్లకు భోజన వసతి కై ఇచ్చే 40 రూపాయల ధరను పెంచవలసిన అవసరం ఉందని సదస్సు దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం లో వచ్చే వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలన్నారు. దివ్యాంగులకు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి సదరన్ క్యాంపు లను ఏరియా ఆసుపత్రిలో మరియు జిల్లా ఆసుపత్రులలో పల్నాడు జిల్లాకు సంబంధించి నెలకు రెండు సార్లు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న 38 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే డెలివరీలు నిర్వహిస్తూ ఉండేవారని దానిని గత మూడు నెలల్లో32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెలివరీలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లో తేటి లేవనెత్తిన పలు అంశాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీమతి విడుదల రజిని స్పందిస్తూ అన్ని అంశాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సానుకూలంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబు, వివిధ జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్‌లు పాల్గొన్నారు.

## ఏజెంట్ చేతిలోమోసపోయింది 30 మంది మహిళలు ముగ్గురు మాత్రమే

అమలాపురం( ప్రజా పాలన) : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో పలు పత్రికలు వార్తా చానల్ల లో వచ్చిన గల్ఫ్ ఏజెంట్ చేతిలో 30 మంది మోస పోయి కేరళ జైలు లో ఉన్నట్లు వస్తున్న సమాచారం సరి అయినది కాదని జిల్లా ఎస్పీ కార్యాలయం వెల్లడించింది.ముగ్గురు మహిళలు మాత్రమే అని స్పష్టం చేసింది. ఇప్పటికే ఒకామె గుబ్బల మహాలక్ష్మి రావులపాలెం లో ఇంటి వద్ద క్షేమం గా వున్నారన్నారు. ఆమె నుంచి స్టేట్మెంట్ రికార్డు చేశామన్నారు. అంతేగాక కేరళ పోలీసు వారిని కాంటాక్ట్ చేయగా జరిగిన విషయం తెలిపి వారు మన పోలీసు వారికి పూర్తి సహాయ సహకారాలు అందించడానికి అంగీకరించినారు. అంతేగాక కోనసీమకు చెందిన మరో ఇద్దరు స్త్రీలు కూడా కేరళలో ఉండి కోర్టు విధించిన బెయిల్ షరతులకు లోబడి అక్కడే ఉంటున్నట్టు తెలుస్తుంది. అందు కారణంచే ఐసిడిఎస్ మరియు పోలీసు సిబ్బంది తో కూడిన బృందాన్ని కేరళ రాష్ట్రంకి పంపి అక్కడ ఉన్న వారిని కలిసి సంబంధిత కోర్టులో బెయిల్ షరతులు తొలగించు విధంగా పిటిషన్ ఫైల్ చేసి వారిని ప్రభుత్వ సహాయ సహకారాలతో తిరిగి అమలాపురం తీసుకొచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. కేరళలో కేసులు నమోదై ఉన్నందున వారు అమలాపురం వచ్చిన తరువాత వారి యొక్క స్టేట్మెంట్లు నమోదు చేసి వివరణ తీసుకున్న తర్వాత కొత్త కేసులు నమోదు చేసేది లేక కేరళలో నమోదైన కేసులలో విచారణ పూర్తయ్యేందుకు పూర్తి సహాయ సహకారాలు సదరు దర్యాప్తు అధికారులకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు .

# త్రివిక్రమ్ మళ్లీ అదే ఫార్ములా వాడేస్తున్నాడా?



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ త్వరలో సూపర్ స్టార్ మహేష్ తో ఓ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కలయికలో అతడు ఖలేజా వంటి యాక్షన్ ఎంటర్ టైనర్ లు రూపొందాయి. ఈ రెండు సినిమాల్లో 'అతడు' కాస్ట్ ఫెయిల్యూర్ గా నిలవగా 'ఖలేజా' కూడా ఇదే తరహాలో ఫ్లాప్ అనిపించుకుంది. ఈ రెండు సినిమాల అనంతరం దాదాపు 11 ఏళ్ల విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి సినిమా చేయబోతున్నారు. వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ ఎస్. రాధాకృష్ణ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్నారు. బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటించనున్న ఈ మూవీ పూజా కార్యక్రమాలు రెండు నెలల క్రితమే లాంఛనంగా పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా? అని మహేష్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెట్స్ పైకి ఇంకా వెళ్లని ఈ మూవీ రిలీజ్ డేట్ ని మాత్రం మేకర్స్ ప్రకటించేశారు. 2023 ఏప్రిల్ 28న సమ్మర్ బరిలో దించేస్తున్నామంటూ రిలీజ్ డేట్ ని ప్రకటించేశారు. ఇదిలా వుంటే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని సెప్టెంబర్ 8 నుంచి హైదరాబాద్ లో ప్రారంభించబోతున్నారని తెలిసింది. అయితే ఇందు కోసం 'అరవింద సమేత' ఫార్ములాని వాడుతున్నాడట త్రివిక్రమ్. ఈ మూవీని ఫైట్ సీక్వెన్స్ తో ప్రారంభించిన విషయం తెలిసిందే. భారీ యాక్షన్ సీక్వెన్స్ తో ప్రారంభించాలని ప్లాన్ చేశాడట. ఇందు కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్ నేతృత్వంలో భారీ సెట్ ని నిర్మిస్తున్నారని తెలిసింది. ఈ భారీ సెట్ లో మహేష్ కొంత మంది ఫైటర్స్ పాల్గొనగా 'కేజీఎఫ్' ఫైట్ మాస్టర్స్ అన్బు – అరివుల నేతృత్వంలో భారీ యాక్షన్ సీక్వెన్స్ ని ప్రారంభ సన్నివేశంగా షూట్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిసింది. ఎన్టీఆర్ నటించిన 'అరవింద సమేత' రెగ్యులర్ షూట్ ని కూడా ఇదే తరహాలో ఫస్ట్ డే యాక్షన్ సీక్వెన్స్ తో ప్రారంభించడం విశేషం. ఫైట్ సీక్వెన్స్ షెడ్యూల్ పూర్తయ్యాక టీమ్ అంతా కామెడీ పార్ట్ ని పూర్తి చేసే పనిలో వుంటారట. ఈ మూవీలోని కీలక పాత్రలో మాజీ లవర్ బాయ్ తరుణ్ నటించనున్నాడని వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీనిక ఇసంబంధించిన అధికారిక ప్రకటన సెప్టెంబర్ ఫస్ట్ వీక్ లో వచ్చే అవకాశం వుందని తెలుస్తోంది. ఈ మూవీకి తమన్ సంగీతం అందిస్తుండగా పీఎస్ వినోద్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేస్తున్నారు.

# డాన్స్ లో చరణ్ తరువాతే ఎవరైనా: వైష్ణవ్ తేజ్



వైష్ణవ్ తేజ్ తాజాగా చిత్రంగా రూపొందిన 'రంగ రంగ వైభవంగా' సినిమా సెప్టెంబర్ 2వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించాడు. గిరీశాయ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో వైష్ణవ్ జోడీగా కేతిక శర్మ అలరించనుంది. హీరో .. హీరోయిన్ ఇద్దరూ కూడా తమ కెరియర్లో చేస్తున్న ఫస్ట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమా ఇది. తాజాగా 'ఆలీతో సరదాగా' షోలో పాల్గొన్న వైష్ణవ్ మాట్లాడుతూ తనకి సంబంధించిన అనేక విషయాలను అభిమానులతో పంచుకున్నాడు. అలీ ప్రశ్నలకు వైష్ణవ్ స్పందిస్తూ .. "నా సినిమాలకి సంబంధించిన కథల విషయంలో నేనే నిర్ణయాలు తీసుకుంటాను. 'ఉప్పెన' కథ ఒక్కటి మాత్రమే చిరంజీవిగారు విన్నారు. ఫస్ట్ సినిమా కథను చిరంజీవిగారి అంగీకారంతో చేయాలని నేను అనుకోవడం వలన ఆయన కథ విన్నారు అంతే. ఇక ఆ తరువాత నుంచి నా సినిమాల కథలను నేనే వింటూ వస్తున్నాను. కథ నచ్చినా .. నచ్చకపోయినా చెప్పేది నేనే. ఇక వేరేవారెవరూ ఈ విషయంలో జోక్యం చేసుకోరు. నాకు నచ్చిన కథలతోనే నేను ముందుకు వెళుతున్నాను. చిరంజీవిగారికి సినిమాల్లో 'ఖైదీ' .. 'బావగారూ బాగున్నారా' .. 'శంకర్ దాదా' .. 'స్టాలిన్' .. 'ఇంద్ర' .. 'ఠాగూర్' చాలా ఇష్టం.

పవన్ మావయ్య సినిమాల్లో 'తమ్ముడు ' .. 'బద్రి' .. 'ఖుషి' సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాలన్నీ కూడా నేను కల్యాణ్ మావయ్య ఇంట్లోనే చూశాను. చెబితే నమ్మరు 'తమ్ముడు' సినిమా ఓ 120 సార్లు చూశాను. ఆ సినిమాలో నాకు సీన్ బై సీన్ .. డైలాగ్ బై డైలాగ్ గుర్తుంది. డాన్స్ విషయానికి వస్తే చరణ్ డాన్స్ అంటే నాకు చాలా ఇష్టం. డాన్స్ విషయంలో నేను ఇంకా ప్రాక్టీస్ చేయవలసింది చాలా ఉంది. బాగా ప్రాక్టీస్ చేస్తే కెమెరా ముందు ఓ మాదిరిగా చేస్తానేమో. చరణ్ చేసిన సినిమాల్లో 'ఆర్ ఆర్ ఆర్' న.. 'మగధీర' సినిమాలంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్య చేసిన సినిమాల్లో 'సుప్రీమ్' .. 'సోలో బ్రతుకు సో బెటర్' .. 'సుబ్రమణ్యం ఫర్ సేల్' సినిమాలు నాకు నచ్చుతాయి. బన్నీ సినిమాల్లో 'హ్యాపీ' .. 'ఆర్య' .. 'పుష్ప' సినిమాలను ఇష్టపడతాను. భవిష్యత్తులో ఒకేవేళ అన్నయ్యతో కలిసి సినిమా చేయవలసి వస్తే యాక్షన్ కంటెంట్ కి ఎక్కువ ప్రాధాన్యతనిస్తాను. మా ఇద్దరికీ యాక్షన్ ఎక్కువగా సెట్ అవుతుందని భావిస్తాను" అంటూ చెప్పొచ్చాడు.

# సెట్ లో స్వీట్ డాటర్ తో మహేష్..ఫ్యాన్స్ ఫిదా!

సూపర్ స్టార్ మహేష్ డాన్స్ ఇండియా డాన్స్ షోకి డాటర్ సితారతో కలిగి అతిధిగా వెళ్తోన్న సంగతి తెలిసిందే. మహేష్ తొలిసారి బుల్లి తెర రియాల్టీ షోకి వెళ్లడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అదీ సితారతో హాజరవ్వడం అభిమానుల్లో మరింత జోష్ ని నింపుతుంది. ఆ ఇద్దర్ని ఎప్పుడు చూస్తావా? అని ఒకటే ఎగ్జైట్ మెంట్ తో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే షోకి సంబంధించిన ప్రోమో ఒకటి వైరల్ గా మారింది. అందులో మహేష్-సితార ని గ్రాండ్ గా వెల్కమ్ చేసారు. రెడ్ కార్పెట్ పై తండ్రి-తనయులు నడుచుకుంటూ వస్తోన్న వైనం అభిమానుల్ని ఓ రేంజ్ లో ఆకట్టుకుంటుంది. నాకు తెలిసి డాన్స్ అనేది సెలబ్రేషన్. మా అమ్మాయితో ఈ షోకి రావడం నిజంగా చాలా ఆనందంగా ఉందంటూ మహేస్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఇక సితార లో డాన్సింగ్ ట్యాలెంట్ గురించి చెప్పాల్సిన పనిలేదు. షోలో సితార సైతం దుమ్ముదులిపేసినట్లు ప్రోమో చూస్తేనే అర్ధమవుతుంది. మహేష్ ఫుల్ హ్యాండ్స్ టీషర్ట్.. బ్లాక్ ఫ్యాంట్ లో కనిపిస్తున్నారు. సితార ఔట్ ఫిట్ లో మెరుపులతో మురిపిస్తుంది. ప్రోమో చూస్తుంటే సితార కోసమే మహేష్ వచ్చినట్లు కనిపిస్తుంది. డాన్స్ పై తన ప్రేమనంతటిని షోలో సితార చూపించి ఉండొచ్చు. మహేష్ గారాల పట్టి సితార. అచ్చం మహేష్ తల్లి పోలిక అంటూ తెగ మురిసిపోతారు ప్రిన్స్. మరి ఆ తల్లి కోరికని మహేష్ ఎలా కాదనగలడు. సితారతో కలిసి హాజరవుతున్న తొలి షో కూడా ఇదే కావొచ్చు. గతంలో సితార మహేష్ని సోషల్ మీడియా ఏదికగా కొన్ని ఇంటర్వ్యూలు చేసింది. అవి నెట్టింట జోరుగా వైరల్ అయ్యాయి. మరి ఈ రియాల్టీ డాన్స్ షోలో ఎలాంటి ప్రత్యేకతలున్నాయో చూడాలి. ప్రస్తుతం మహేష్



తన 28వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. త్రివిక్రమ్ దర్శకత్వం వహించనున్న సినిమా సెప్టెంబర్ రెండవ వారంలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ ఖాళీ సమయాన్ని మహేష్ పూర్తిగా ఫ్యామిలీకే కేటాయించారు. అలా వీలు కుదరడంతోనే? డాన్స్ ఇండియా ఇండియాన్స్ కి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.

# 'ఉప్పెన' డైరెక్టర్ కు లైన్ క్లియర్ అయినట్టేనా?



పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా పరిచయమైన మూవీ ఉప్పెన. మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ లు సంయుక్తంగా నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీ ద్వారా స్టార్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సాన దర్శకుడిగా పరిచయమైన విషయం తెలిసిందే. తొలి చిత్రంతో రూ. 100 కోట్ల క్లబ్ లో చేరి సరికొత్త రికార్డుని సొంతం చేసుకున్న బుచ్చిబాబు పరిశ్రమ వర్గాల దృష్టిని ఆకర్షించాడు. ఇదే సమయంలో మైత్రీ సంస్థ ఈ దర్శకుడితో మరో సినిమాకు అగ్రిమెంట్ చేయించుకోవడం విశేషం. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత బుచ్చిబాబు స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఓ భారీ స్పోర్ట్స్ డ్రామాని శ్రీకాకుళం నేపథ్యంలో తెరకెక్కించాలని ప్లాన్ చేశాడు. పెద్ది పేరుతో అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని ప్లాన్ చేశాడు. ఎన్టీఆర్ కు కథ కూడా వినిపించాడు. అయితే వరుస ప్రాజెక్ట్ ల కారణంగా ఎన్టీఆర్ ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని విషయం తెలిసిందే. గత ఏడాది కాలంగా ఇదే స్క్రిప్ట్ పై వర్క్ చేస్తూ వచ్చిన బుచ్చిబాబు ఫైనల్ గా పూర్తి స్క్రిప్ట్ ని ఇటీవల యంగ్ టైగర్ ఎన్టీఆర్ కు వినిపించాడట. రీసెంట్ గా ఫైనల్ డ్రాఫ్ట్ ని ఫినిష్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు ఫుల్ బౌండ్ స్క్రిప్ట్ తో ఎన్టీఆర్ ని కలిసి పూర్తి స్థాయిలో నరేట్ చేశాడట. ఫైనల్ డ్రాఫ్ట్ బుచ్చిబాబు నరేషన్ నచ్చడంతో ఫైనల్ గా ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల దర్శకుడు బుచ్చిబాబు గురువు సుకుమార్ కూడా పలు సూచనలు చేశారట. ఆయన సూచనలు సలహాలు స్వీకరించిన బుచ్చిబాబు .. ఎన్టీఆర్ ని ఒప్పించే తరహాలో మార్పులు చేర్పులు చేసి ఫైనల్ డ్రాఫ్ట్ ని పూర్తి చేశాడట. ఆ మార్పులు ఎన్టీఆర్ కు నచ్చాయని వెంటనే సినిమా చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారని తెలిసింది. త్వరలో ఎన్టీఆర్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ డైరెక్షన్ లో తన 30వ ప్రాజెక్ట్ ని చేయబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన మూడు షెడ్యూల్స్ పూర్తయిన తరువాత బుచ్చిబాబు సినిమాని పట్టాలెక్కిస్తారట. ఈ రెండు సినిమాల తరువాతే అంటే 2023 మిడాఫ్ లో ప్రశాంత్ నీల్ మూవీని స్టార్ట్ చేస్తాడట. అంతే కాకుండా కొరటాల శివ బుచ్చిబాబు సినిమాలని 2023 2024 లో బ్యాక్ టు బ్యాక్ రిలీజ్ చేయాలని ఎన్టీఆర్ ప్లాన్ చేసుకుంటున్నాడని తెలిసింది.

## ఎగ్జైట్మెంట్ టన్నులు టన్నులు లెక్క ఉంది: సాయి ధరమ్ తేజ్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన జల్సా చిత్రం ను రీ రిలీజ్ చేయనున్నారు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్. సెప్టెంబర్ 2, 2022 న పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్ జల్సా మరియు తమ్ముడు చిత్రాలను స్పెషల్ షోస్ వేస్తున్నారు. అయితే, ఈ జల్సా రీ రిలీజ్ ట్రైలర్ ను టాలీవుడ్ మెగా హీరో సాయి ధరమ్ తేజ్ సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఆనందం గా, ఉత్సాహం గా, చాలా ఎమోషన్స్ తో సూపర్ రష్ ను అనుభవిస్తున్నా అంటూ చెప్పుకొచ్చారు సాయి తేజ్. ఎగ్జైట్మెంట్ టన్నులు టన్నులు లెక్క ఉంది అని అన్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ చిత్రం లో ఇలియాన హీరోయిన్ గా నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

## ఫైనల్ గా మాస్ మహారాజ్ "ధమాకా" నుంచి సాలిడ్ అప్డేట్.!




టాలీవుడ్ లో ఎనర్జీ కి కేరాఫ్ అడ్రెస్ మాస్ మహారాజ రవితేజ. మరి తాను ఇపుడు జెట్ స్పీడ్ లో కంప్లీట్ చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు త్రినాథరావు నక్కిన తో ప్లాన్ చేసిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "ధమాకా" కూడా ఒకటి. మరి దీనిపై మంచి అంచనాలు నెలకొనగా రీసెంట్ గా ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ కూడా ఆకట్టుకుంది. ఇక మేకర్స్ అయితే ఈ సినిమా అసలు ఎలా ఉండబోతుందో అనే దానికి చిన్న గ్లింప్స్ ని అయితే రిలీజ్ చెయ్యడానికి ఫిక్స్ చేశారు. మరి ఈ గ్లింప్స్ ని రేపు ఆగస్ట్ 31న సాయంత్రం 5 గంటల 1 నిమిషానికి రిలీజ్ చేస్తున్నట్టుగా సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. మరి ఈ పోస్టర్ లో అయితే హీరోయిన్ శ్రీ లీల తో రవితేజ కెమిస్ట్రీ మరింత ఆసక్తిగా కనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి అయితే భీమ్స్ సంగీతం అందిస్తుండగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com